ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
మంగళవారం 28, నవంబర్ 2023 16 పేజీలు





# ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలు చేయాలి

**పోలింగ్ సమాచారం ఎప్పటికప్పుడు అందివ్వాలి**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశాలు**

2వ పేజీలో...



**ప్రభాతవార్త, ఖమ్మం/కొత్తగూడెం :** ఈ నెల 30న రాష్ట్ర శాసనసభ పోలింగ్ జరగనున్న నేపథ్యంలో నేటి సాయంత్రం 5 గంటలతో ప్రచారం ముగియనుంది. గత పదిహేను రోజులుగా వివిధ పార్టీల అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఊరువాడ ప్రచార రథాలు, మైకులు, కళాకారుల పాటలతో మారుమోగింది. నేటితో ప్రచార మైకులు, పాటలు మూగబోనున్నాయి. ఈ మేరకు ఒక వైపు ఎన్నికల అధికా రులు, మరో వైపు పోలీస్ శాఖ అధికారులు నేటి సాయంత్రం 5 గంటలకు ప్రచారాలు నిలిపివే యాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ మేరకు గట్టి నిఘా కూడా ఉంచారు.

2వ పేజీలో...

# నేటితో ముగియనున్న.. ప్రచారం

ఎన్నికలకు సంబంధించి ఈ నెల 3న నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ నెల 10న నామినేషన్ల స్వీకరణ ముగిసింది. 15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి అయింది. ఆ తరువాత నుండి వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారంలో మునిగి తేలారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, వామపక్ష, బిజెపి పార్టీల అగ్రనేతలు సైతం ప్రచార సభల్లో పాల్గొని అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

**జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు**


**పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు**

**సెక్టోరియల్ అధికారుల నియామకం**

**గ్రామాల్లో కొత్త వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వవద్దు**

**ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు**

# టెన్షన్.. టెన్షన్!



**భద్రాచలం, ప్రభాతవార్త :** ఉమ్మడి ఖమ్మంలో రాజకీయ వేడి కాక పుట్టిస్తుంది. ప్రధానంగా రసవత్తర పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యలోనే నెలకొంది. గెలుపు మాదంటే .. మాది అంటూ ఇరు పక్షాల నేతలు ధీమాలు వ్యక్తం చేస్తున్నారు. ఎలక్షన్ కోడ్ నిబంధనల ప్రకారం పార్టీల ప్రచారాలకు నేడే చివరి తేదీ కావడంతో ఎన్నికల ప్రచార స్పీడ్‌ను ఇరు పార్టీల నేతలు మరింత పెంచారు. ఎన్నికలకు ఇంకా రెండు రోజులే గడువు మాత్రమే ఉండడంతో ఇన్ని రోజులు ఒక లెక్క.. ఈ రెండు రోజులు ఒక లెక్క అన్నట్లు ప్రతి ఒక్క నిమిషం ఒక రోజు వంటిదంటూ అభ్యర్థుల ఆదేశం మేరకు కార్య కర్తలు నిద్రహా రాలు మానేసి ప్రజలను ఆకర్షించే పనిలో పడ్డారు.

**మిగిలింది రెండు రోజులే ..!**

**నేటితో ప్రచారాలకు తెర**

**పార్టీ అధినాయకుల పర్యటన**

**అనుకున్నఫలితాలు ఇస్తాయా ?**

**గెలిస్తే మంత్రిని అవుతానంటున్న ఇరు పార్టీల అధ్యక్షులు**

**గెలుపు ఓటములపై భారీ స్థాయిలో బెట్టింగ్‌ల జోరు**

2 లో..



# ఖమ్మంలో రూ.9.5 కోట్లు స్వాధీనం

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త

ఎన్నికల వేళ నోట్ల కట్టలు పట్టుబడుతున్న వరుస ఘటనలకు ఖమ్మం వేదికగా మారుతోంది. ఇటీవల హైదరాబాద్‌లో పట్టుబడిన ఆరున్నర కోట్లు జిల్లాకు చెందిన నేతవే కాగా తాజాగా ఖమ్మంలో మరో 9.5 కోట్లను పోలీసులు స్వాధీనం చేసుకోవడం చర్చనీయాంశమయింది. ఐటీ, ఎలక్షన్ కమిషన్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు జరిపిన విస్తృత తనిఖీల్లో పాలేరు నియోజకవర్గంలో రెండు ఇళ్లలో రహస్యంగా దాచిన 9.5 కోట్లు పట్టు బడ్డాయి. ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీరాంనగర్‌లో 3.5 కోట్లు పోలీసులు

2లో...



# రానున్న మూడు రోజులు అత్యంత కీలకం

**టీములు అప్రమత్తతో పటిష్ట పర్యవేక్షణ చేయాలి : కలెక్టర్**

16వ పేజీలో...



16వ పేజీలో...

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్ పోలీస్ కమిషనర్ సూచన**

## నేటితో ముగియనున్న ఎన్నికల ప్రచారం

(మొదటి పేజీ తరువాయి..)

ఇక నేటితో ప్రచారానికి తెర పడనున్నందున వివిధ పార్టీల అభ్యర్థులు, పార్టీ శ్రేణులు పోలింగ్‌కు సిద్ధమవుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలకు సెక్టోరియల్ అధికారులను నియమించారు. కేంద్రాలకు ఈవిఎంలను సరఫరా చేయడంతో పాటు స్ట్రాంగ్ రూమ్స్‌కు తరలించేంత వరకు సెక్టోరియల్ అధికారులదే బాధ్యత. అధికారులకు రూట్‌లు కూడా కేటాయించారు. ఆయా రూట్లల్లో ఓటర్ల సంఖ్యకనుగుణంగా పోలింగ్ కేంద్రాల భాధ్యత అప్పగిస్తున్నారు. ఒకొ క్కొ పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారితో పాటు మరో ముగ్గురు పోలింగ్ విధులనునిర్వర్తించనున్నారు. సెక్టోరియల్ అధికారులు వారికి కేటాయించిన రూట్లల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంలను తరలించాలి. ఆయా కేంద్రాల్లో వాటిని భద్రపరచాలి. పోలింగ్ నమోదు విషయమై ఒకటికి రెండు సార్లు తెలుసుకుని రెండు గంటలకొకసారి ఓటింగ్ నమోదు శాతాన్ని తెలియజేయాలి. పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు లేకుండా పర్యవేక్షించాలి. పోలింగ్ ముగిసిన అనంతరం సెక్టోరియల్ అధికారుల పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవిఎంలను ఆయా రూట్ల నుండి తీసుకురావాలి. సెక్టోరియల్ అధికారులకు శిక్షణ కూడా ఇచ్చారు. రూట్లకు సంబంధించి హద్దులను కూడా నిర్ణయించి ఎక్కడ నుండి ప్రారంభమై ఏ రూట్‌కు వెళ్లాలో వివరాలను సిద్ధం చేశారు. ఇదిలా ఉండగా జిల్లాకు అదనపు బ్యాలెట్లను కూడా తీసుకువచ్చి సిద్ధంగా ఉంచారు. ఈ నెల 29న డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు స్ట్రాంగ్ రూమ్‌ల నుండి ఓటింగ్ యంత్రాలను తీసుకెళ్లనున్నారు. ఆ తరువాత సెక్టోరియల్ అధికారుల పర్యవేక్షణలో పోలింగ్ కేంద్రాలకు తరలించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా నేటి సాయంత్రంతో ప్రచారం ముగియనున్నందున ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా పోలీస్ శాఖ అధికారులు ఆదేశించారు. స్థానికేతరులు, ఓటర్లు కాని వారు గ్రామాల్లో, వార్డుల్లో ఉండవద్దని కొత్త వ్యక్తులకు ఇళ్లల్లో, లాడ్జిలలో ఆశ్రయం ఇవ్వకూడదని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశించారు. 48 గంటలు ముందుగానే ప్రచారం నిలిపివేసేలా ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసినందున ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఎక్సైజ్‌శాఖ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలు సైతం మూసివేయాలన్నారు. 72 గంటల ముందు నుండే పోలీస్ తనిఖీలు ముమ్మరంగా ఉంటాయన్నారు. కార్డెన్ సెర్చ్ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పారా మిలిటరీ సిబ్బందితో గ్రామాల్లో ఏరియా డామినేషన్, ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఇదిలా ఉండగా నేటి సాయంత్రం 5 గంటల తరువాత అభ్యర్థులు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించవద్దని, ఎలాంటి పర్మిషన్లు కూడా ఇవ్వకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశించడంతో జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు జారీ చేశారు. గ్రూప్‌ల వారీ సమావేశాలు నిర్వహించవద్దని ఓటర్లను ప్రలోభపెట్టడం, భయపెట్టడం, కానుకలు అందజేయడం, వాహనాలను ఉపయోగించి ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించడం తదితర పనులు నిషేధమని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని ఎవరైనా అతిక్రమిస్తే ఎన్నికల ప్రాతినిధ్య చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు కూడా నిర్ణయించిన గడువులోపే ప్రచారాలను ముగించే పనిలో నిమగ్నమయ్యారు. ఏది ఏమైనప్పటికీ ప్రచార ఘట్టం ముగిసిన తరువాత ఒక వైపు ఎన్నికల అధికారులు, మరో వైపు పోలీస్ శాఖ అధికారులు మరింత నిఘా పెంచి పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు చర్యలు తీసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

### జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు

### నేటి సాయంత్రం 5గంటల వరకు ప్రచారాన్ని ముగించాలి

ఈ నెల 30న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఉన్నందున 28న సాయంత్రం 5గంటల నుండి డిసెంబర్ 30వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా పోలీసు అధికారులు తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున గుంపులు గుంపులుగా తిరగరాదని, ఎన్నికల కోసం ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం పంపిణీ చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని పోలీస్ అధికారులు హెచ్చరిస్తున్నారు.

## టెన్షన్ .. టెన్షన్ ..!

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజలను చైతన్యం చేసేందుకు పార్టీ ఆది నాయకులు సైతం అభ్యర్థుల గెలుపులను కాంక్షిస్తూ ప్రజా ఆశీర్వాద, విజయభేరి సభలు వంటివి నిర్వహిస్తున్నారు. కార్యకర్తలు కూడా ప్రతిపక్ష పార్టీల వైఫల్యాలను ప్రజలకు వివరించే పనిలో పడ్డారు. ఇదిలా ఉండగా ఈ ఇరు పార్టీల్లో కొనసాగిన ప్రధాన నాయకులు వారి కండువాలు మార్చడం కొసమెరుపు. ఒక పార్టీ నుండి మరో పార్టీకి చేరడంతో పార్టీకి బలం చేకూరింది అనుకునే లోపే ఈ పార్టీలోని ప్రధాన నాయకుడు మరో పార్టీకు జంప్ చేసి పార్టీ బలాన్ని బలహీన పరచడం వంటి అనేక సంఘటనలు జరిగాయి. అంతేకాకుండా కరుడు కట్టిన కమ్యూనిస్టు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు సైతం పార్టీలు మారడం మరింత సందిగ్ధానికి గురి చేస్తుంది. జిల్లాలో పార్టీ అదినాయకులు సైతం విస్తృతంగా పర్యటించారు. ప్రజలను ఆకర్షించే మ్యానిఫెస్టోతో పాటు పలు రకాల కీలక హామీల వరాలను సైతం కురిపించారు. భద్రాద్రి జిల్లాలో మాత్రం భద్రాద్రికొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి అయిన రేగా కాంతారావు నన్ను మళ్ళీ గెలిస్తే ఖచ్చితంగా మంత్రి అవుతానని ధీమా వ్యక్తం చేస్తుండగా .. అదే తరహాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, భద్రాచలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య కూడా నన్ను గెలిపిస్తే నేను మంత్రిని అవుతా అంటూ .. వారంలో మంత్రిగా జిల్లాకు తిరిగి రాబోతున్నామంటూ ధీమాలు వ్యక్తం చేస్తున్నారు. చివరకు ప్రజలు ఏ పార్టీకు పట్టం కడతారో .. ఎవరు మంత్రి అవుతారో, ఎవరు ముఖ్యమంత్రి అవుతారో అన్నది వేచిచూడాల్సిందే.

### -గెలుపు ఓటములపై భారీ స్థాయిలో బెట్టింగ్‌ల జోరు

రానున్న రెండు రోజుల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ఎవరిది అన్న అంశంపై యువత, పలువురు నాయకులు సైతం భారీగా బెట్టింగులు పెడుతున్నారని వినికిడి. తెలంగాణ అధికార పీఠం దక్కించుకోవడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్యనే రసవత్తర పోటీ జరుగుతుంది. ఆ రెండు పార్టీల మధ్యనే అధికారం దోబూచులాడుతుందని, ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకుంటుందని కొన్ని సర్వేలు తెల్పి చెప్తున్నాయని, అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు సైతం సర్వేలు తమకు అనుకూలంగా ఉన్నాయని, మూడవ సారి అధికారంలోకి రావడం ఖాయమని, మూడవసారి కూడా ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారంటూ భారీ స్థాయిలో బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారన్న పుకార్లు జోరుగా సాగుతున్నాయి. అదేవిధంగా వచ్చే ఓట్ల మెజార్టీలపై కూడా బెట్టింగ్‌లు కాస్తున్నారనే పుకార్లు విస్మయానికి గురి చేస్తున్నాయి. దీనిని ఖచ్చితంగా ఎన్నికల అధికారులు అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజాసేవే నాకు అలవాటు

- నా గమ్యం గూడెం... నా గమనం గూడెం ప్రజలు
- గూడెం ప్రజల సంక్షేమం, అభివృద్ధి నా ఏకైక లక్ష్యం
- సంక్షేమం అనేది పేద ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఇస్తున్న గౌరవం
- ఎన్నికల ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు

**కొత్తగూడెం, నవంబర్ 27 – ప్రభాతవార్త:**

చిన్నప్పటి నుంచి ప్రజలకు సేవ చేయడమే తనకు అలవాటని, పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉండి వారి బాగోగులు చూడటం నా బాధ్యత అని కొత్తగూడెం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సందాతండా, కొత్తగూడెం మార్కెట్, ఎదురుగడ్డ, శ్రీనగర్, అశోక్‌నగర్, గడియకట్ట ఏరియా, బొడ్డురాయి సెంటర్, ముదిరాజ్ బజార్ సెంటర్, చాకలి బజార్ సెంటర్, గౌండ్ల బజార్ సెంటర్, హరిజన కాలనీ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలుసుకొని ఓట్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. నా గమ్యం గూడెం అని, నా గమనం గూడెం ప్రజలేనని అభివృదినద నా ఏకైక లక్ష్యమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి తాను చేసిన కృషిని చూసి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, మంత్రిగా కూడా పనిచేశానని అన్నారు. ఈసారి కూడా ప్రజలు తన వైపే ఉన్నారని, వలస వాదులను మోసపూరితపు మాటలతో వస్తున్న వారిని తరిమికొట్టాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలు తనకు దేవుళ్లని, సంక్షేమం, ఆర్థిక, స్వావలంబన కోసం అనునిత్యం కృషి చేస్తూనే ఉంటానన్నారు. నియోజకవర్గాన్ని సుం దరంగా తీరిదచదిద్దమే తన ఏకైక లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేస్తే ఇప్పుడు వస్తున్న సంక్షేమ పథకాలు అన్ని నిలిచి పోతాయని ప్రతీ ఒక్కరూ ఆ విషయాన్ని గమనించాలన్నారు. ఆచరణ కు సాధ్యం కానీ గ్యారెంటీల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసేం దుకు ఇప్పుడు వాగ్దానాలతో ఓటు కోసం వస్తున్న వారి మాటలు నమ్మ వద్దని అన్నారు. కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.



## ఎన్నికల నియమావళి ఖచ్చితంగా అమలుచేయాలి

**ఖమ్మం, నవంబర్ 27, ప్రభాతవార్త :**

సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, పోలింగ్‌కు సంబంధించి నివేదికలు ఎప్పటికప్పుడు సమర్పించాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఫస్ట్ ఎయిడ్ మందులతో ఆశాలను అందుబాటులో ఉంచాలన్నారు. మూడో ర్యాండమైజేషన్ చేపట్టాలని, ఇవిఎం కదలికల పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా చేయాలన్నారు. ఎన్నికల నియమావళి ఖచ్చితంగా అమలుచేయాలన్నారు. మంగళవారం సాయంత్రం 5.00 గంటలకు ప్రచారం నిలుపుదల చేయాలన్నారు. సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనరాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులకు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, డిసిఓ విజయకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ సూపరిం టెండెంట్లు మీనన్, మదన్ గోపాల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఖమ్మంలో రూ.9.5 కోట్లు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి..)

స్వాధీనం చేసుకోగా, ముత్తగూడెం గ్రామంలో మరో రూ.6కోట్లు పట్టుబడ్డాయి. ఈ నగదు ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతకు చెందినవిగా ప్రచారం జరుగుతుంది. కాగా ఎన్నికలకు మూడు రోజుల ముందు నుండే ప్రధాన పార్టీలు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసే ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం కూడా రూ.కోట్లలో డబ్బు నిల్వలు బయటపడుతుండడం సంచలనం రేపుతోంది.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ

**ఖమ్మం,నవంబర్ 27, ప్రభాతవార్త :**

ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు తుషార్ కాంత మహంతి సోమవారం నగరంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, చేపట్టిన మౌళిక సదుపాయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మొమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హార్వెస్ట్ హైస్కూల్ లలోని పోలింగ్ కేంద్రాల తనిఖీ చేశారు. పోలింగ్ సిబ్బంది, ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సెక్టార్ అధికారులు, బిఎల్ఓ లు తదితరులు ఉన్నారు.

## ఖమ్మంలో కార్తీక శోభ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

కార్తీక మాసంలో రెండవ సోమవారం పౌర్ణమి కావడంతో తెల్లవారు జాము నుండే దేవాలయల్లో భక్తులు పూజలు నిర్వహించారు. నగరంఒలని ముస్తాఫానగర్ ప్రాంతం శ్రీరాంనగర్ రోడ్ నెం 9లో గల అభయ ఆంజనేయ దేవాలయంలో ఉన్నటువంటి శివుడికి అభిషేకములు, రుద్రహోమం, ఉసిరికాయల దీపాలు, చలిమిడి దీపాలు, తమలపాకు అరటిపండ్లతో పూలతో దీపాల అలంకరణతో ఆలయంలో కాంతులు వెదజల్లాయి. పండితులు మధు హోమంలో కూర్చున్న భక్తులకు పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు రుద్రహోమం, రుద్రాభిషేకం నిర్వహించబడతాయని కమిటీ సభ్యులు తెలియజేశారు.

### మంత్రి దంపతుల ప్రత్యేక పూజలు

శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఖమ్మం గుంటి మల్లేశ్వర స్వామి ఆలయంలో రవాణా శాఖ మంత్రి దంపతులు పువ్వాడ అజయ్ కుమార్, పువ్వాడ వసంత లక్ష్మీ, కోడలు అపర్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వమించారు. భక్తుల శివనామస్మరణతో ఆలయం మారు మోగింది.

## పువ్వాడ సతీమణి ప్రచారం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ హ్యాట్రిక్ విజయాన్ని కంక్షిస్తూ గెలుపే లక్ష్యంగా ఖమ్మం నగరంలో 56వ డివిజన్‌లో కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ సతీమణి పువ్వాడ వసంత లక్ష్మీ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఖమ్మం నగరాన్ని ఇంత అద్భుతంగా తీర్చిదిద్దిన అజయ్‌కుమార్‌కి అండగా నిలవాలని కోరారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నగర మహిళా కమిటీ ఇన్చార్జి కోల్లు పద్మ, డివిజన్ మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

## శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు... భక్తులతో కిటకిటలాడిన శివాలయం





**జూలూరుపాడు, - ప్రభాతవార్త:**
కార్తీక పౌర్ణమి పర్వదిన వేడుకలను సోమవారం మండలంలో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. వేకువజామున నుంచి భక్తులు ఆలయాలకు పోటెత్తారు. పాపకొల్లులోని కాకతీయ కాలం నాటి శివాలయం కాకర్ల గుట్టపై ఉన్న సంతాన వేణుగోపాలస్వామి ఆలయం జూలూరుపాడులోని సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించారు. కొందరు పుట్టలో పాలుపోసి ఉపవాస దీక్ష ఆచరించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయాలు మొత్తం శివనామస్మరణతో మారుమోగాయి. ఆలయాలను విద్యుత్ దీపాలంకరణతో అత్యంత సుందరంగా అలకరించారు. పాపకొల్లులోని శివాలయంలో స్వామివారికి ఆలయ పూజారి మధుకుమార్‌శర్మ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కందుకూరి కోటేశ్వరరావు పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

### దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

### ఘనంగా కార్తీక సోమవార పూజలు

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
కార్తీక పౌర్ణమి, కార్తీమమాస సోమవార పర్వదినాలను పురష్కరించుకొని పలువురు భక్తులు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 4గంటల నుండే భక్తులు కార్తీక స్నానాలు ఆలచరించి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, కోనేటి బజార్‌లోని శివాలయం, విఘ్నేశ్వర ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం, శిరిడిసాయి బాబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. శివాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పలు ద్రవ్యాలతో అభిషేకాలను జరిపారు. అదే విధంగా పలువురు భక్తులు నాగేంద్రునికి పుట్టలో పాలు పోసి పూజలు చేసి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. కోనేటి బజార్‌లోని శివాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం దేవాలయాల వద్ద పౌర్ణమి పూజలు జరుపుకున్నారు.

# అయ్యప్పకు బీఆర్ఎస్ అభ్యర్థి రేగా పూజ

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 27 :**
మణుగూరు పట్టణంలోని కాళీమాత ఏరియా నందు అయ్యప స్వామి పడిపూజ మహోత్సవంలో సోమవారం పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని అయ్యప్ప స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనీలకంఠేశ్వరున్ని ఆలయంలో పూజలు



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 27 :**
మణుగూరు మండల కేంద్రంలోని కార్తీకమాసం సోమవారం పురస్కరించుకుని శ్రీనీలకంఠేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు శివాలయంలో స్వామివారిని భక్తులు దర్శించుకుని కార్తీక దీపాలు వెలిగించారు. దీంతో శివాలయాలు భక్త జనంతో పోటెత్తారు.

# పద్మశ్రీ చింతల వెంకట్‌రెడ్డికి ఘనసన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త,**



మణుగూరు పట్టణానికి విచ్చేసిన సందర్భంగా ప్రకృతి వ్యవయసాయ పితామహుడు, పద్మశ్రీ చింతల వెంకట్‌రెడ్డిని పట్టణంలోని వేణు రెస్టారెంట్ అధినేత లక్కం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. తొలుత ఆయన వివిధ రకాల పూలు, పండ్లు, సుగుంధ మొక్కలు పరిశీలించి పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏడీఏ బి.తాతారావు, పల్లె వీర రాఘవరెడ్డి, జమ్మలమడక శశిమోహన్, డాక్టర్ నరేందర్‌రెడ్డి, శ్రీశైలం, జి.రవి, చిగురుపాటి భద్రయ్య, పోశం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రేగా గెలుపే లక్ష్యంగా పని చేయాలి



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 27 :**
పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావును మణుగూరులో సోమవారం తెలంగాణ దళిత సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పప్పుల సుధాకర్ కలిసి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పినపాకలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా గెలుపే లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాలు పని చేయాలన్నారు. పినపాక ఏజెన్సీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని మరింత అభివృద్ధి కోసం డైనమిక్ లీడర్ రేగాను గెలిపించుకోవాలన్నారు. అభివృద్ధి సంక్షేమంలో నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలిపారని ప్రతి గ్రామం రూపురేఖలు మార్చారని అన్నారు. అందరూ రేగా గెలుపుకు కృషి చేయాలని కోరారు. కొత్తకొండాపురం గ్రామంలో రేగాతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ దళిత సమితి నాయకులు బాబురావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు

### భారీ సంఖ్యలో మహిళలు దీపారాధన



**కారేపల్లి,నవంబర్ 27, ప్రభాతవార్త :**
కార్తీకమాసం రెండో సోమవారం, కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలో ప్రముఖ ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. తెల్లవారుజామునే ఆలయానికి తరలివచ్చిన భక్తులు... ప్రత్యేక పూజలు,



అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు మండల పరిధిలోని మాదారం గ్రామం లో గల రామాలయంలో దీపాలతో అలంకరణ చేశారు ఆలయ నిర్వహణ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు అత్యంత భక్తి శ్రద్ధలతో దీపారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు విద్యుత్ దీపాలతో ఆలయాలను అలంకరించారు.

## ఘనంగా క్రీస్తు రాజు పండుగ

**కల్లూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**
కల్లూరు, పెద్దకోరుకొండి విచారణ పరిధిలోని గ్రామాలలో క్రైస్తవులు క్రీస్తు రాజు పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కల్లూరులో ఫాదర్ ఫ్రాన్సిస్, పెద్దకోరుకొండిలో మత గురువులు జోజిబాబులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి బోధించారు. క్రీస్తు భగవంతుడు, దయామయుడు, కరుణామయుడు అద్భుతాలతో విశ్వాసులను ఆశీర్వదించి, ఆధ్యాత్మికంగా నడిపిస్తాడని బోధించారు. ఈ కార్యక్రమంలో గురువులు సురేష్, కన్య స్త్రీలు, ఉపదేశకులు, ప్యారిస్, కౌన్సిల్ సభ్యులు, సంఘ పెద్దలు, యువతీ యువకులు, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


**ANNEXURE-47**
**FORAMATS C-1 TO C-8 and CA**
**FORMAT C-1**
*(for Candidate to Publish in Newspapers, TV)*

**Declaration about Criminal Cases:-**
(As per the Judgement Dated 25th September 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr).
Name and address of candidate:
Name of Political Party: **BHARAT RASHTRA SAMITHI**
*(Independent candidates should write "Independent" here)*
Name of the Election: **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY**
Name of the Constituency: **115-WYRA (ST)**
I, **BANOTH MADANLAL** (Name of Candidate), a candidate for the above mentioned Election declare for Public Information the following details about my Criminal antecedents.

**(A) Pending criminal cases**

| Sl.No. | Name of Court | Case No. and dated | Status of case(S) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Addl. Metropolitan Magistrate Medchal Malkajgiri | PRC-0000246/2022 | | 417, 420, 506, 406 201 R/W 34 of IPC |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl.No. | Name of Court & date (s) of order(S) | Description of office(s) & Punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | | - NA- | |

In the case of election to Council of States of election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.
**Note:**
1. The Particulars regarding criminal cases pending against the candidate shall be in bold letters.
2. The matter in newspaper shall be published in font size of at least 12.
3. Details should be given separately for each case in separate rows.
4. If a Candidate is contesting an election on the ticket of a particular party, he/she is required to inform the party about the criminal cases pending against him/her.
5. The candidate shall report about publishing of declaration regarding criminal cases immediately after such publication to the Returning Officer. In addition, he shall submit a report about publishing of the declaration regarding cases in Format C-4 along with the account of election expenses within 30 days of declaration of result of election. (a) In case of elections to the Lok sabha and the Legislative Assemblies, this shall be submitted to District Election Officer concerned, (b) In case of elections to the Rajya Sabha and the State Legislative Council, this shall be submitted to the Returning Officer concerned.

**This may be Published in Newspapers and TV from the day following the last date for wihtdrawal of candidature and up to two days before the date of poll.**

# ధనబలంతో వస్తున్న అభ్యర్థులను ఓడించండి

## -ప్రజా పోరాటాలు నిర్వహించిన గడ్డ భద్రాచలం -దుమ్ముగూడెం మండలంలో రోడ్ షోలో బృందాకారత్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ధనబలంతో ఎన్నికల్లో గెలవాలని అడుగులు వేస్తున్న పార్టీలను ప్రజలు తిరస్కరించాలని వచ్చే ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలోని ప్రజా బలంతో వస్తున్న సీపీయం పార్టీ అభ్యర్థి కారం పుల్లయ్యను గెలిపించాలని సీపీయం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక నుండి పర్ణశాల వరకు సీపీయం శ్రేణులతో కలిసి ఆమె రోడ్ షో నిర్వహించారు. తొలుత తూరుబాక గ్రామం వద్ద సీపీయం పార్టీ శ్రేణులు బృందాకారత్‌కు ఘన స్వాగతం పలికారు. రోడ్డు షో సందర్భంగా తూరుబాక గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ .. భద్రాచలం నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యుడు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలు, ప్రజా పోరాటాలు నిర్వహించారని, పోరాటాలు నిర్వహించిన భద్రాచలం గడ్డపై పోరాట చరిత్ర సీపీయంకే



ఉందని, అందుకు ప్రజలు ఎర్రజెండాను ఆదరించాలని ఆమె పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ధనబలంతో పదవుల కోసమే ప్రజల్లోకి వస్తున్నారని, సీపీయం పార్టీ ప్రజాబలంతోనే ఎన్నికల్లో బరిలో దిగిందని, అనునిత్యం ప్రజల్లో ఉండే సీపీయం పార్టీను ప్రజలు ఆదరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సీపీయం పార్టీ లొంగబోము, అమ్ముడు పోము ఉసరవెల్లి కాము అంటూ ఆమె వ్యాఖ్యనించారని, ఆదివాసీలు సాగుచేస్తున్న పోడు భూములకు సీపీయం పోరాట ఫలితంగానే పట్టాలు వచ్చాయని భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి సీపీయంతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో పార్టీ అభ్యర్ధి గెలుపుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని



ఆమె పిలుపునిచ్చారు. బృందాకారత్ పర్యటన సందర్భంగా తూరుబాక నుండి పర్ణశాల వరకు సీపీయం పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు బీ.వెంకట్, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, మచ్చా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీ మిడియం బాబురావు, సీపీయం పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, మర్మం చంద్రయ్య, యలమంచి వంశీకృష్ణ, బొల్లి సూర్యచంద్రరావు, యలమంచి శ్రీనుబాబు, బత్తుల వెంకటేశ్వర్లు, బైరెడ్డి సతీష్, కంగాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు

## -పలు గ్రామాల్లో నాగేంద్రుడికి పుట్టల వద్ద పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
కార్తీక పౌర్ణమి సందర్భంగా దుమ్ముగూడెం మండలంలో పలు దేవాలయాల్లో సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామున రెండు గంటల నుండి భక్తులు పర్ణశాల, దుమ్ముగూడెం, సీతారాంపురం తదితర గ్రామాల వద్ద గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించారు. కార్తీక దీపాలను గోదావరిలో వదిలి ప్రత్యేక పూజలు చేశారు. దుమ్ముగూడెం గ్రామంలో గోదావరిలో పుణ్యస్నానాలు చేసిన అనంతరం నందులరేవు సమీపంలో శివాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేక గ్రామాల్లో కార్తీక



పౌర్ణమిని పురస్కరించుకుని పుట్టల వద్ద నాగేంద్రుడికి పూజలు నిర్వహించారు. మండలంలోని పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం, దుమ్ముగూడెంలోని శ్రీముత్యాలమ్మవారి దేవాలయం, సాయిబాబా వారి దేవాలయం,



శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే సీతారాంపురం, లక్ష్మీనగరం, నడికుడి తదితర గ్రామాల్లోని దేవాలయాల వద్ద భక్తులు తాకిడి ఎక్కువగా ఉంది.

# బాలదుర్గాదేవీ, మానసాదేవి ఆలయంలో మనగుడి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ తిరుపతి వారి ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మన గుడి ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు గత కొన్ని రోజులుగా భద్రాచలంలోని శ్రీబాలదుర్గాదేవీ, మానసదేవి ఆలయంలో నిర్వహిస్తున్నారు. టీటీడీ హెచ్‌డీపీపీ ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి సమక్షంలో ఆలయంలోని వారం రోజులుగా కార్తీక మాస విశిష్టత, దీపారాధన, స్నానఫలితం, సోమవార వ్రత ప్రాశస్త్యం అంబరేషో వ్యాఖ్యానం, క్షీరాబ్ధి ద్వాదశ విశిష్టత, కార్తీక పౌర్ణమి విశిష్టత తదితర అంశాలపై ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి ధార్మిక ఉపన్యాసం నిర్వహించారు. కార్తీక మాసం




సోమవారం పురస్కరించుకుని మన కార్యక్రమంలో చివరి రోజున కార్తీక మాస వనసమారాధన తిధి, ధార్మిక ఉపన్యాసం నిర్వహించారు. ప్రతి రోజు ఆలయంలోని స్వరరాగ సుధ భద్రాచలం భజన మండలి సభ్యులు భజనా కార్యక్రమాలు, హనుమాన్ చాలీసా పారాయణం, విష్ణు సహస్ర నామాలతో పాటు హనుమంతుడికి సింధూరం ఎందుకు



పూస్తారు, హనుమాన్ చాలీసా విశిష్టతను వివరించారు. ధర్మాచార్య నాగేందర్‌రెడ్డి వ్యాఖ్యానం భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో స్వరరాగ సుధ భజన మండలం అధ్యక్షుడు జువ్వాది వరలక్ష్మి, సభ్యులు, సునీత, మణి, అరుణ, ఝాన్సీ, బేబి, సుశీల, రామలక్ష్మి, మాధవి, ఆలయ అధ్యక్షురాలు శశిరేఖ, ఆలయ పర్యవేక్షకులు సాయి, ఆలయ అర్చకుడు జశ్వంత్ శర్మ, పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎల్‌జీఏ 23వ వారోత్సవాలను విజయవంతం చేయండి

భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త :
పీఎల్‌జీఏ 23వ వారోత్సవాలను 2023 డిశంబర్ 2 నుండి 8 వరకు వెంకటాపురం, వాజేడు ఏరియా విప్లవ ఉత్సహంతో జరుపుకుందామని, వర్గ పోరాటమాన్ని గెరిల్లా యుద్దాన్ని విస్తృతం తీవ్రతరం చేద్దామని, ప్రజా పునాదిని బలోపేతం చేసుకుందాం అంటూ భారత కమ్యూనిస్టు



(మావోయిస్టు) వెంకటాపురం - వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి సుధాకర్ పేరిట సోమవారం లేఖలు దర్శనమిచ్చాయి. ఈ వారోత్సవాలలో సూరజ్‌కుండ్ దాడితో 54 మందిఅమరులకుపేరుపేరునాజోహార్లు అర్పించ డంతో పాటు కటకం సుదర్శన్ అమరు డు అయ్యాడనిఈ 23వ వారోత్సవాల సందర్భం గా ఎత్తి పాడండి అంటూ పిలుపునిచ్చారు.




## ఆలయానికి ఏఎస్ఐ సత్యనారాయణ విరాళం



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
బూర్గంపహాడ్ శివాలయంలో మంగళవారం శివాలయం గుడి శాశ్వత నిధికి యెలిశెట్టి వీర వెంకట సత్యనారాయణ ఉషారాణి దంపతులు(ఏఎస్ఐ బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్) రూ.5,917 విరాళంగా ఇచ్చారు.

## ఆలయాల్లో భక్తులతో కిటకిట



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
గురు పౌర్ణమి సందర్భంగా కార్తీక మాసం రెండో సోమవారం కావడంతో మండలంలోని పలు ఆలయాల్లో సోమవారం భక్తులతో కిటకిట లాడాయి. తెల్లవారుజాము నుంచి పలు ఆలయాల్లో దీపాలంకరణ చేసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కొలువైయున్న శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు మురళీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు మహిళా భక్తులచే సహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## భద్రాచలంను, దేవస్థానాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది: వీరయ్య



భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:
పట్టణంలో సుభాస్ నగర్, శాంతినగర్ మెడికల్ కాలనీ, ఎస్ఆర్ఎస్ కాలనీ, రాజరాజేశ్వరి టెంపుల్ ఏరియా, ఇండస్ట్రియల్ ఏరియా, కొత్త కాలనీ, అశోక్ నగర్ కాలనీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య ఎన్నికల ప్రచార యాత్ర కొనసాగింది. ప్రతి ఏరియాలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ద్వారా వీరయ్య ప్రజలతో మాట్లాడుతూ.. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో భద్రాచలాన్ని, భద్రాచలం రామాలయాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని, రామాలయాన్ని అభివృద్ధి చేసేందుకు మరో రామదాసు లాగా, ఆంజనేయ స్వామి లాగా రామునికి, భద్రాచలం ప్రజలకు సేవ చేసుకునేందుకు నాకు అవకాశం ఇవ్వాల్సిందిగా ప్రజలను కోరారు. ఈ నెల 30వ తేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మానుకోటపై ఆశలు పెంచిన ప్రధాని మోడి

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

సోమవారం జిల్లాకేంద్రంలో మోడి ముఖ్యఅతిగా వచ్చిమాట్లాడిన సభకు బారిగా వేలాది మంది తరలిరావడంతో మానుకోట సీటుపై బిజెపి లో అశలు పెరిగాయి.మోడి మాట్లాడిన తీరు కూడా ప్రజలు అకట్టుకున్నాడు.హిందీతో పాటు తెలుగులో మాట్లాడిన తీరుకు ప్రజలు పిధా అయ్యారు. బి అర్ఎస్ అవినీదిలో కూరుకుపోయ్యింది జైలుకే అని చెప్పడం కాంగ్రెస్‌పై కూడా నిప్పులు చెరిగారు.మానుకోటలోబిజెపి బలం పెద్దగా లేకపోయినా మానుకోట ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్ నాయక్ మాత్రం గత 5సంవత్సరాలుగా ఈప్రాంతంనే అంటిపెట్టుకుని ఉండటం ఇతని సొంత మండలం కూడా ఇదే నియోజకవర్గంలోఉండటంతో గూడూరు మండలంలో బలమైన క్యాడర్ ఉంది.జిల్లా కేంద్రంలోనేఉంటే అన్ని మండలాలలో గ్రామశాఖలు ఏర్పాటు చెయ్యడం హుస్సేన్ నాయక్‌నే ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటిలో నిలబెట్టిన నాటి నుండి ఇంటింటికి వెళ్లుతూ పాదయాత్ర చేసినప్పటికి పోటి బిఅర్ఎస్ కాంగ్రెస్‌మద్యనే అనుకున్నప్పటికా సోమవారం జరిగిన మోడి సభతో ముగ్గురిమద్యపోటిగా మారింది అయితే మోడి సభకు ఊహించనా రీతిలో జిల్లాకేంద్రంలోని బలమైన రెండు వ్యాపార వర్గాలు బలమైన ఓటు బ్యాంకు ఉన్న అ సామాజిక వర్గాలు వచ్చా ముందువరుసలోనే ఉండటమేగాక మోడి గొంతుతో గొంతుకలిపారు వేదిక పైనుండి జై శ్రీరాం అని నాదాలు వస్తే ఇక్కడి నుండి కూడా జైశ్రీరాం నినాదాలు మారు మ్రోగినవి అట్లనే రాజస్థాన్ గుజరాత్‌కు చెందిన వారు మానుకోటలో బారరిగానే వ్యాపారాలు చేస్తున్నారు ఈసభకు వాళ్ల తమ షాపులను హోటళ్లను అదేవిదంగా అరెండు సామాజిక వర్గాలు కూడా తమ వ్యాపారాలను బంద్ చేసుకుని ఈ సభకు రావడంతో ఈ సారి జరిగే ఎన్నికల్లో ఈ సామాజిక వర్గాలు కూడా కీలకంగా ఉండే అవకాశం ఉంది .అయితే 2018లో జరిగిన ఎన్నికల్లో ఈ రెండు సామాజిక వర్గాలు ఎవ్వరి వైపుగా మొగ్గుచూపారో తెలియదు కాని ఈసారి ఈవర్గాల ఓట్లు గతంలో వేసిన పార్టీకి కాకుండా మరోపార్టీకి ఓట్లువేస్తే ఫలితాలలో తేడా వచ్చెఅవకాశం ఉంది.మోడి సభవల్ల ఓట్లు తారుమరు అయ్యేఅవకాలేఎక్కువ కన్పిస్తున్నాయి బిజెపి అభ్యర్థిలో మాత్రం ఈ సభను అదేవిదంగా మానుకోటలో బలమైన ఓటుబ్యాంకు ఉన్న సామాజిక వర్గాలుఈసభకు వారే స్వచ్చందంగా రావడం సభకు ముందు వరుసలోనే ఉండి మోడి గొంతుతో గొంతుకల్పడం ఇదింతా చూస్తుంటే బిజెపి అభ్యర్థి హుస్సేన్ నాయక్‌లో కొంత అశలు పెరిగినప్పటికి,బిఅర్ఎస్ కాంగ్రెస్‌లో మాత్రం ఏదోఒక పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో గతంలో ఈ ఓట్లు ఏపార్టీకి పడ్డాయో అనేది కూడా అర్ధగాని స్థితి. దీంతో కాంగ్రెస్ బిఅర్ఎస్ నాయకులు మాత్రం కొంత గందరగోళంగా ఉన్నారు.చివరికి ఈరెండు సామాజికవర్గాల వల్ల కాంగ్రెస్, బిఅర్ఎస్‌లో ఏపార్టీకి నష్టం జరుతుందో చూడాలి. దేశ ప్రదాని మానుకోటకు మెదటిసారిగా రావడంతో మోడిని చూడటం కోసం కూడా జిల్లాతో పాటు పట్టణంలోని అనేకమంది పార్టీలకు అతితీతంగా వచ్చారు.మొత్తానికి సభకుఅంచనాకు మించి జనం రావడం, ఇదే సమయంలో కార్యకర్తల్లో జనంలో మోడి జోష్ నింపడం బిజెపి నేతల్లో పట్టరాని సంతోషం వ్యక్తమైంది. ఈ సభలో మహబూబాబాద్, వినపాక, ఇల్లందు, ములుగు, డోర్నకల్ ఎమ్మెల్యేలఅభ్యర్ధులతోపాటు గరికపాటి మోహన్‌రావు, రాచంద్రునాయక్ ,రాజవర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేఅభ్యర్ధులు గిరిజనుల తెలంగాణ గాందీ రవింద్రనాయక్,హుస్సేన్‌నాయక్ సంగీతతో పాటు రాష్ట్ర జిల్లా నాయకులు శ్యాం, కిరణ్ సందీప్ ఉన్నారు.

# నర్సింహుడి గుడిలో కార్తీకశోభ

ఇనుగుర్తి,సెప్టెంబర్27, ప్రభాతవార్త

మండలకేంద్రంలో ఉన్న లక్ష్మినర్సింహస్వామి దేవాలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా సోమవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు వేదపండితులు తిరునగిరి కృష్ణమాచార్యుని పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేది పండితులు మాట్లాడుతూ భక్తులు స్వచ్ఛందంగా సత్యనారాయణవ్రతంలో పాల్గొంటున్నారని ప్రతి యేటా కార్తికపౌర్ణమి సందర్భంగా నర్సింహస్వామి ఆలయంలో వేముల కవిత-శ్రీధర్ దంపతులు అన్నదాన ప్రసాదాన్ని అందించడం జరుగుతుందన్నారు. భగవంతుని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దీకొండ యాకలక్ష్మి, రజిత, కళావతి, పద్మ,



వినయ్‌బాబు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకే ఉంది

పెద్దవంగర,నవంబర్27,ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకే ఉందని పాలకుర్తిలో మంత్రి దయాకర్‌రావు భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని సర్పంచ్ గాజుల శోభ, ఎంపిటిసి ఎర్ర సబిత అన్నారు. సోమవారం మండలంలోని కొరిపెల్లి గ్రామంలో స్థానిక బిఆర్ఎస్ కార్యకర్తలతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ అభ్యర్ధి ఎర్రబెల్లి దయాకర్‌రావు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఓటువేసే ముందు సమైక్య పాలనలో జరిగిన అన్యాయాలను, పడ్డ కష్టాలను గుర్తుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు ఆరుట్ల వెంకట్‌రెడ్డి, మండల నాయకులు విశ్వనాధుల జ్ఞానేశ్వర్, నవీన్‌కుమార్, యాకుబ్, చిరంజీవి, ఊహ, దాసు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది



మహబూబాబాద్, నవంబర్27,ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముస్లిం మైనార్టీ జెఎసి నాయకులు అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభ్యర్థి భూక్య మురళినాయక్ గెలుపు కోసం ఆహర్నిశలు కృషిచేస్తామన్నారు. కర్ణాటకలో బిజెపిని ఓడించడానికి ముస్లింలు అందించిన ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ ముస్లింలు కూడా బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌పార్టీకి ముస్లింల మద్ధతు ఎప్పుడూ ఉంటుందని వారు అన్నారు. ఈ సమావేశంలో ఉమామురళినాయక్, సిపిఐ నాయకులు అజయ్‌సారధి, కాజీపేట దర్గా పిఠాధిపతి జనాబ్ ఖుస్రోపాషా, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖలీల్, ఆదిల్‌బాయ్, సాదిఖ్, అడ్వకేట్ చంద్ పాషా, జమీల్, ఇక్బాల్, ఖాజా, ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ పతనం ఖాయం

నెల్లికుదురు,నవంబర్27,ప్రభాతవార్త

పేపర్‌లీకేజిలు, లిక్కర్‌స్కామ్‌లు చేసిన బిఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో పతనం తప్పదని మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో పట్టణశాఖ అధ్యక్షుడు రత్నారపు యాకయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రసిడెంట్ మౌనేందర్, పులి వెంకన్న, బ్లాక్‌కాంగ్రెస్ కార్యదర్శి పూర్ణచందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాజేష్‌లతో కలసి మాట్లాడుతూ కబ్జాకోరు బిఆర్ఎస్‌కు కన్నతల్లిలాంటి కాంగ్రెస్‌కు మద్య జరుగుతున్న ఎన్నికల పోరులో ప్రజలు కాంగ్రెస్‌వైపు నిలిచి బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్పా నేటికి నెల్లికుదురు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరుగ్యారెంటిలను పక్కాగా అమలు చేస్తామన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి మురళినాయక్ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## నేటితో ప్రచారాన్ని నిలిపివేయాలి

మహబూబాబాద్,నవంబర్27,ప్రభాతవార్త

రాష్ట్ర అసెంబ్లి ఎన్నికల ఈ నెల 30న ప్రారంభమవుతున్నందున నేడు సాయంత్రం 5గంటల లోపు ఎన్నికల కమీషన్ నిబందనల మేరకు ప్రచారం నిలిపివేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం ఐడిఓసిలో పోలీస్, జిల్లా నోడల్ అధికారులు, అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రోజు సాయత్రం 5గంటల తర్వాత ఎటువంటి ప్రచారం చేయరాదన్నారు. ప్రెస్‌మీట్‌లు, ఇంటర్వ్యూలు ఇవ్వరాదన్నారు. అలాగే ప్రచారానికి సంబందించి అనుమతులు ఇవ్వరాదని అధికారులను ఆదేశించారు. అలాగే నియోజకవర్గానికి సంబందం లేని వారు ఉండరాదన్నారు. పోలీస్‌శాఖ హోటల్స్, ఫంక్షన్‌హాల్స్‌లపై దాడులు చేపట్టాలన్నారు. ఎక్సైజ్ అధికారులు మద్యంవిక్రయాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రానికి 100మీటర్ల దూరంలో ఉండాలని, 144సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అదనపు



కలెక్టర్ డేవిడ్, అదనపు ఎస్సి చెన్నయ్య, రిటర్నింగ్ అధికారులు అలివేలు, నర్సింహరావు, డిఎస్పి సత్యనారాయణ, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, పార్టీల ప్రతినిధులు మార్నేని వెంకన్న, నీరుటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహిస్తాం

మహబూబాబాద్,నవంబర్27,ప్రభాతవార్త

పోలింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహిస్తామని పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. సోమవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజు, రాష్ట్ర ఎన్నికల అధికారులు సర్పరాజు లోకేష్‌కుమార్ తదితరులు పాల్గొని రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక వివరిస్తూ ఎన్నికల నిబందనల మేరకు ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ చేపట్టామని, హోం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఈవీఎంలు వివిప్యాట్స్ భద్రతకు చర్యలు తీసుకున్నామన్నారు. పోలింగ్ సిబ్బంది కేటాయింపు జరిగిందని రాండమైజేషన్ పూర్తి చేశామన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పిర్యాదుల మేరకు తక్షణం స్పందిస్తున్నామని తెలిపారు. ఏపిక్‌కార్డుల పంపిణీ పూర్తి చేస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 5మోడల్, 5మహిళా పోలింగ్ కేంద్రాలు, పిడబ్ల్యూడి1, యూత్1 మొత్తంగా 12ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ అధికారులు ఎన్నికల్లో



అంకితభావంతో పనిచేయాలన్నారు. ప్రతి పిర్యాదుకు తప్పనిసరిగా సమాదానం ఇవ్వాలన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జెడ్పి సీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, నోడల్ అధికారి సూర్యనారాయణ, డోర్నకల్ నోడల్ అధికారి సుధాకర్, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారిని నర్మద, ఎలక్షన్ వ్యయ ఖర్చుల అధికారి ఖుర్షీద్, ఆర్‌టిఓ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నోట్ల పంపిణీకి... ఓట్ల లెక్కింపు

-పార్టీల వారీగా పట్టణ, గ్రామాల్లో ప్రత్యేక బృందాలు

-ఇంట్లో ఉన్న ఓట్లు...వారు ఏ పార్టీకి చెందినవారు

-అనే అంశాలతో ఓటర్ల పేర్లు..ఫోన్ నెంబర్లు స్వీకరణ

-నియోజకవర్గంలో ఓటుకు నోటు లెక్కపై ఓ అంచనాకి

-నోట్ల పంపిణీకి సైతం ప్రత్యేక బృందాల ఏర్పాట్లలో పార్టీలు నిమగ్నం

-ఇప్పటికే పంపిణీలు సైతం ప్రారంభం

-ఎన్నికల అధికారులు దృష్టి సారిస్తే అరికట్టవచ్చనేది ప్రజల అభిప్రాయం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

అన్నా ఈ సారి ఓటు ఎంత ఇస్తారంటనే..పోయిన సారి ఓటు వెయ్యి చొప్పున పంచిగ్రుగాదే మరి ఈ సారి ఎన్నికల హడావుడి ఖర్చు చూస్తుంటే ఓటు నోటు రేటుకూడా పెరుగుతుందంట...వాళ్లేమే జోరుమీదున్నారు కాబడి రూ.2వేల నుంచి రూ.3వేల వరకు ఇచ్చేటున్నరే...మరి వీళ్లేమే అంతిఇచ్చేటట్లు కానరాట్లేదంటుంగ్రు మనోళ్లు..పోయిన సారి మా వార్డులో అందరికీ ఇయ్యలే పంచేటోల్లే బుక్కేశిగ్రు ఈ సారి అట్ల చేస్తే ఊరుకునేది లేదు నిలదీశుడే పంచేటోల్లను...వాళ్లు..వీళ్లు ఇచ్చేవి తీసుకుందాం గుద్దేటోల్లకు గుద్దుదాం..అంటూ ఇప్పుడు పట్టణాలు..గ్రామాల్లో ఇదే అంశంపై మాట్లాడుకుంటుండటం విశేషం..ఎన్నికలు మరో నాలుగురోజులు ఉండటంతో అందరి దృష్టి ఎవరెంత పంచుతారోననే లెక్కలను ఎవరికివారే వేసుకుంటుగ్రు..ఇంత వరకు బాగానే ఉన్న పార్టీలు మాత్రం అంతకు మించి అన్నట్లుగా వార్డుల్లో, గ్రామాల్లో ఇళ్లిళ్లు తిరుగుతూ ఎంతమంది ఓటర్లు ఉన్నారు అనే లీస్టును ఎన్నికల కమిషన్ కంటే పక్కాగా సేకరిస్తున్నారు. అంతే కాదు ఆ లిస్టుతో పాటుగా ఆయా వార్డుల్లో గ్రామాల్లో తమ పార్టీకి ఓటు వేసే వారెందరూ పైసలిస్తే పక్కాగా ఓటు వేస్తారా లేదా అనే వివరాలను సైతం సేకరించి నాయకులకు ఇచ్చినట్లు తెలుస్తోంది. అంతే కాదండోయ్ ఓటర్ల పేర్లతో పాటుగా వారి ఫోన్‌నెంబర్లు సైతం సేకరిస్తుండటం విశేషం. ఎందుకంటే గత ఎన్నికల్లో డబ్బులు పంచమని ఇస్తే కొంతమంది నాయకులు సగం నొక్కేశారనే ఆరోపణలు ఉన్నందున స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులకు కాకుండా ఈ పంపకాలకు ప్రత్యేక బృందాలను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఓటుకు నోటు పంపిణీ అనంతరం డబ్బులు అందాయా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకే ఫోన్ నంబర్లను సైతం సేకరించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే గ్రామాలు, పట్టణాల్లో ఎంత పంచాలి అనే లెక్కసైతం కొలిక్కి వచ్చిందని ఆయా ప్రాంతాలకు చాకచక్యంగా డబ్బులను తరలించేందుకు ఏర్పాట్లు సైతం కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే ఇప్పటికే కొన్ని ప్రాంతాలకు తమకు నమ్మకమైన వ్యక్తుల వద్ద డబ్బులను భద్రపరిచినట్లు సైతం పుకార్లు షికార్లుకొడుతున్నాయి. ఏది ఏమైనా ఈ దఫా ఎన్నికల్లో ఓటుకు నోటు మాత్రం గట్టిగానే ఉండబోతుందని ఈ విషయంపై లోతుగా కాకున్నా కాస్త కన్నేస్తే ఇట్టే రూ.వందల కోట్లు పట్టుబడుతాయనేది వాస్తవమంటూ ప్రజలు పేర్కొంటున్నారు.

# ప్రతి ఓటూ కీలకమే

అనుచరులకు అభ్యర్థుల జాగ్రత్తలు

అంతర్గత వ్యూహాలకు పదునుపెడుతన్నవైనం

ప్రత్యర్థిపార్టీలపై నిఘా



కరకగూడెం,ప్రభాతవార్తః

ప్రతి ఓటు కీలకమని అభ్యర్థులు తమ అనుచరులకు జాగ్రత్తలు చెబుతున్నారు.ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు సమాలోచనల్లో నిమగ్నమయ్యారు.ఈ నెల 30 న శాసన సభ ఎన్నికలు జరగనున్న విషయం మనందరికీ తెలిసినదే ఈ నెల 28న సాయంత్రం మైకులు బందవుతాయి.ఈ క్రమంలో అన్ని పార్టీలు అంతర్గత వ్యూహాలతో సమరానికి సిద్ధం అవుతున్నాయి.ప్రచారాన్ని ఉధృతం చేయడంతో పాటు విభిన్నమైన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.ముఖ్య నాయకులతో సమీక్షలు అనుచరగణాలతో సంప్రదింపులు ఓటర్ల తీర్పుపై పార్టీలు విస్తృతంగా చర్చలు జరుపుతున్నారు.పార్టీ శ్రేణులను సమాయత్తం చేసుకోవడానికి ప్రధాన పార్టీలు తలమునకలయ్యాయి.కొన్ని రోజుల్లోనే ఎన్నికలు ఉండంతో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి.ప్రచారానికి ముందే అసలైన వ్యూహాలను లోలోన నడిపిస్తున్నాయి,గెలుపుకోసం అవసరమైన కసరత్తులు చేస్తున్నారు.ప్రచార పర్వం ఇంకా పతాక స్థాయికి చేరుకోగా గెలుపు ధీమాను కూడగట్టుకునేలా ప్రయత్నాలు చేస్తున్నారు.ప్రధానంగా తమ పార్టీ ప్రజా ప్రతినిధులు ఓటర్లను ప్రభావితం చేసే నాయకులు చేజారకుండా ప్రయత్నాలు చేస్తున్నారు.అన్ని వర్గాలను ఆకర్షించే ఆలోచనలు చేస్తున్నారు.

### స్థానిక ఓటర్లు పై దృష్టి

ఓటర్లను ఆకట్టుకునేందు ఎలాంటి ప్రచారాన్ని కొనసాగించాలి.పక్కా హామీలతో ఎలా జనం ముందు వెళ్లాలని తర్జన భర్జన పడుతన్నారు.పినపాకనియోజక వర్గంలో బీఆర్ఎస్,కాంగ్రెస్ మధ్య ప్రధానంగా పోటి ఉంది.ఆయా పార్టీల మ్యానిఫెస్టోలో ప్రస్తావించిన అంశాలతో పాటు సమస్యలు ప్రస్తావిస్తూ వాటిని తప్పని సరిగా పరిష్కరి స్తామని అభ్యర్థులు హామీలు ఇస్తున్నారు. నియోజకవర్గంలో ఏ హామీలు ఇస్తే ఏతరహా ఓటర్లు దరికి చేరుతారనే విషయమై లోతైన విశ్లేషణలు చేస్తున్నారు.పెద్ద నాయకులు పార్టీలో చేరితే ఎక్కువ ఓట్లు వచ్చే వీలుంటుందని ఆరా తీస్తున్నారు.

### కీలక ఘట్టం ఇదే

ఎన్నికలకు ఇంకా మూడురోజులే సమయం ఉంది.ప్రధాన నాయకులను ఏవిదంగా మచ్చిక చేయాలన్న విషయంపై కూడా దృష్టి కేంద్రీకరిస్తున్నారు గతంలో పార్టీని వీడిన వారిని ఆహ్వానించుకోవడం సాంకేతిక ప్రచారంపై కూడా దృష్టి సారిస్తున్నారు.అన్ని వర్గాల కులసంఘాల సభ్యులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.

### అవతలి పార్టీపై నిఘా

ప్రస్తుతం తాము ఏం చేస్తున్నామని కాకుండా అవతలి పార్టీలపై నిఘా పెడుతున్నారు.ఆ పార్టీలో అసంతృప్తితో ఎవరున్నారు ఆ పార్టీనాయకులు గ్రామాల్లో ఏం చేస్తున్నారు గ్రామాల్లో ఏ హామీలు ఇస్తున్నారు.ఎవరిని కలుస్తున్నారు అని తెలుసుకుంటున్నారు.ప్రత్యర్థుల వ్యూహాలను కూడా తెలుసుకుంటున్నారు.ప్రత్యర్థుల వ్యూహాలను తెలుసుకొని దానికి అనుగునంగా ప్రచారం చేయాలని భావిస్తున్నారు.వీలైతే ప్రత్యర్థి పార్టీల ప్రధాన నాయకులను తమ పార్టీలో చేర్చుకోవడానికి ఎర వేస్తున్నారు.కొన్ని పార్టీల నాయకులు ఓటర్లకు అన్ని విధాల హామీలు ఇచ్చి కొత్తరకం వ్యూహాలకు పదును పెడుతున్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది

మహబూబాబాద్, నవంబర్27,ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముస్లిం మైనార్టీ జెఏసి నాయకులు అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభ్యర్థి భూక్య మురళినాయక్ గెలుపు కోసం ఆహర్నిశలు కృషిచేస్తామన్నారు. కర్ణాటకలో బిజెపిని ఓడించడానికి ముస్లింలు అందించిన ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ ముస్లింలు కూడా బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌పార్టీకి ముస్లింల మద్ధతు ఎప్పుడూ ఉంటుందని వారు అన్నారు. ఈ సమావేశంలో ఉమామురళినాయక్, సిపిఐ నాయకులు అజయ్‌సారధి, కాజీపేట దర్గా పిఠాధిపతి జనాబ్ ఖుస్రోపాషా, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖలీల్, ఆదిల్‌బాయ్, సాదిఖ్, అడ్వకేట్ చంద్ పాషా, జమీల్, ఇక్బాల్, ఖాజా, ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ పతనం ఖాయం

నెల్లికుదురు,నవంబర్27,ప్రభాతవార్త

పేపర్‌లీకేజిలు, లిక్కర్‌స్కామ్‌లు చేసిన బిఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో పతనం తప్పదని మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో పట్టణశాఖ అధ్యక్షుడు రత్నారపు యాకయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రసిడెంట్ మౌనేందర్, పులి వెంకన్న, బ్లాక్‌కాంగ్రెస్ కార్యదర్శి పూర్ణచందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాజేష్‌లతో కలసి మాట్లాడుతూ కబ్జాకోరు బిఆర్ఎస్‌కు కన్నతల్లిలాంటి కాంగ్రెస్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికల పోరులో ప్రజలు కాంగ్రెస్‌వైపు నిలిచి బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్పా నేటికి నెల్లికుదురు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరుగ్యారెంటిలను పక్కాగా అమలు చేస్తామన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి మురళినాయక్ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాకయ్యగౌడ్, వార్డు సభ్యులు బత్తిని మల్లయ్య, పులి శ్రీను, రంగస్వామి, రవి, గుగులోతు నరేష్, పూర్ణచందర్, కొమురెల్లి, వీరేష్,వెంకన్న, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవే నాకు అలవాటు

- నా గమ్యం గూడెం... నా గమనం గూడెం ప్రజలు
- గూడెం ప్రజల సంక్షేమం, అభివృద్ధి నా ఏకైక లక్ష్యం
- సంక్షేమం అనేది పేద ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఇస్తున్న గౌరవం
- ఎన్నికల ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు





**కొత్తగూడెం, నవంబర్ 27 – ప్రభాతవార్త:**
చిన్నప్పటి నుంచి ప్రజలకు సేవ చేయడమే తనకు అలవాటని, పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉండి వారి బాగోగులు చూడటం నా బాధ్యత అని కొత్తగూడెం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం నందాతండా, కొత్తగూడెం మార్కెట్, ఎదురుగడ్డ, శ్రీనగర్, అశోక్‌నగర్, గడియకట్ట ఏరియా, బొడ్డురాయి సెంటర్, ముదిరాజ్ బజార్ సెంటర్, చాకలి బజార్ సెంటర్, గౌండ్ల బజార్ సెంటర్, హరిజన కాలనీ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలుసుకొని ఓట్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. నా గమ్యం గూడెం అని, నా గమనం గూడెం ప్రజలేనని అభివృదినద నా ఏకైక లక్ష్యమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి తాను చేసిన కృషిని చూసి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, మంత్రిగా కూడా పనిచేశానని అన్నారు. ఈసారి కూడా ప్రజలు తన వైపే ఉన్నారని, వలస వాదులను మోసపూరితపు మాటలతో వస్తున్న వారిని తరిమికొట్టాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలు తనకు దేవుళ్లని, సంక్షేమం, ఆర్థిక, స్వాలంబన కోసం అనునిత్యం కృషి చేస్తూనే ఉంటానన్నారు. నియోజకవర్గాన్ని సుం దరంగా తీరినచదిద్దమే తన ఏకైక లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేస్తే ఇప్పుడు వస్తున్న సంక్షేమ పథకాలు అన్ని నిలిచి పోతాయని ప్రతీ ఒక్కరూ ఆ విషయాన్ని గమనించాలన్నారు. ఆచరణ కు సాధ్యం కానీ గ్యారెంటీల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసేం దుకు ఇప్పుడు వాగ్దానాలతో ఓటు కోసం వస్తున్న వారి మాటలు నమ్మ వద్దని అన్నారు. కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టాలి

- -అభవృద్ధి విపక్షాలకు కనబడటం లేదా?
- -పదేండ్లలో పరకాల పట్టణ ప్రగతికి బాటలు
- -ఎన్నికల వేళ వచ్చే మోసగాళ్లతో జాగ్రత్త
- -కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకటి రాజ్యమే
- -మోసారి ఆశీర్వదించండి యువత భవిష్యత్‌కు బాటలు వేస్తా
- -పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**పరకాల, నవంబర్ 27, ప్రభాతవార్త**
అభివృద్ధికి పట్టాం కట్టాలని, కాంగ్రెస్‌కు ఓటుస్తే చీకటి రాజ్యమే అని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పరకాలలో చేస్తున్న అభివృద్ధి విపక్షాల కంటికి కనబడటం లేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే పనిగట్టుకొని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లలో ప్రభుత్వ చేసిన అభివృద్ధి కాంగ్రెస్ నేతలకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. విపక్ష నేతల అసత్య ప్రచారాలకు స్పందించాల్సి న అవసరం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్ నేతృత్వంలో పరకాల మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రజలు గత ప్రభుత్వాలు, గత పాలకుల పనితీరు, నేడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని ఆయన సూచించారు. సిఎం కేసిఆర్ సహకారంతో ప్రజల ఆశీస్సు లతో పరకాల రూపురేఖలు మార్చి అభివృద్ధి సంక్షేమంలో ఎంతో పురోగతిని సాధించుకున్నామని తెలిపారు. పరకాల ప్రజల చిరకాల కోరిక రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసుకొని నూతన కార్యాలయం నిర్మాణం, పరిపాలన సౌలభ్యం కోసం నియోజకవర్గంలో దామెర, నడికూడ నూతనంగా మండలాలు ఏర్పాటు చేసుకొన కార్యాలయాలు నిర్మించుకున్నామని పేర్కొన్నారు. పరకాల పట్టణంలో 100 పడకల ఆసుపత్రి త్వరలోనే ప్రజలు అందుబాటులోకి రానున్నదని తెలిపారు. అదేవిధంగా డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, నూతన మున్సిపల్ కార్యాలయం ప్రారంభించినట్లు తెలిపారు. రేవూరి ప్రకాష్‌రెడ్డి టిడిపి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో నన్ను ఎదగకుండా అడ్డుపడింది నువ్వుకదా. అన్నారు. కార్యకర్తలను ఓర్వలేనిగుణం. నిలెవల్ల అహంకారం గల వాడివి నువ్వు... నన్ను విమర్శించడం సిగ్గుచేటన్నారు. నియోజకవర్గంలో వందలాది కోట్ల రైల్వేలైన్ కాంట్రాక్టు పనులు చేసిన రేవూరి ప్రకాష్‌రెడ్డి పరకాల నియోజకవర్గ ప్రజలకు చేసిందేమిటో తెలపాలన్నారు. ప్రభుత్వ అనుమతులు తీసుకొని నేను ఏ పని అయిన నేను చేస్తాను. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానన్నారు. మూడు తర్వాత తెలంగాణలో ఆ పార్టీల అడ్రస్ గల్లంతవ్వడం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటపై ఆశలు పెంచిన మోడి

**ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్**
సోమవారం జిల్లాకేంద్రంలో మోడి ముఖ్యఅతిగా వచ్చిమాట్లాడిన సభకు బారిగా వేలాది మంది తరలిరావడంతో మానుకోట సీటుపై బిజెపి లో అశలు పెరిగాయి.మోడి మాట్లాడిన తీరు కూడా ప్రజలు అకట్టుకున్నాడు.హిందీతో పాటు తెలుగులో మాట్లాడిన తీరుకు ప్రజలు పిధా అయ్యారు. బి అర్ఎస్ అవినీదిలో కూరుకుపోయ్యింది జైలుకే అని చెప్పడం కాంగ్రెస్‌పై కూడా నిప్పులు చెరిగారు.మానుకోటలోబిజెపి బలం పెద్దగా లేకపోయినా మానుకోట ఎమ్మెల్యే అభ్యర్ది హుస్సేన్ నాయక్ మాత్రం గత 5సంవత్సరాలుగా ఈప్రాంతంనే అంటిపెట్టుకుని ఉండటం ఇతని సొంత మండలం కూడా ఇదే నియోజకవర్గంలోఉండటంతో గూడూరు మండలంలో బలమైన క్యాడర్ ఉంది.జిల్లా కేంద్రంలోనేఉంటే అన్ని మండలాలలో గ్రామశాఖలు ఏర్పాటు చెయ్యడం హుస్సేన్ నాయక్‌నే ఎమ్మెల్యే అభ్యర్దిగా పోటిలో నిలబెట్టిన నాటి నుండి ఇంటింటికి వెళ్లుతూ పాదయాత్ర చేసినప్పటికి పోటి బిఅర్ఎస్ కాంగ్రెస్‌మద్యనే అనుకున్నప్పటికా సోమవారం జరిగిన మోడి సభతో ముగ్గురిమద్యపోటిగా మారింది అయితే మోడి సభకు ఊహించనా రీతిలో జిల్లాకేంద్రంలోని బలమైన రెండు వ్యాపార వర్గాలు బలమైన ఓటు బ్యాంకు ఉన్న అ సామాజిక వర్గాలు వచ్చా ముందువరుసలోనే ఉండటమేగాక మోడి గొంతుతో గొంతుకలిపారు వేదిక పైనుండి జై శ్రీరాం అని నాదాలు వస్తే ఇక్కడి నుండి కూడా జైశ్రీరాం నినాదాలు మారు మ్రోగినవి అట్లనే రాజస్థాన్ గుజరాత్‌కు చెందిన వారు మానుకోటలో బారరిగానే వ్యాపారాలు చేస్తున్నారు ఈసభకు వాళ్లు తమ షాపులను హోటళ్లను అదేవిదంగా అరెండు సామాజిక వర్గాలు కూడా తమ వ్యాపారాలను బంద్ చేసుకుని ఈ సభకు రావడంతో ఈ సారి జరిగే ఎన్నికల్లో ఈ సామాజిక వర్గాలు కూడా కీలకంగా ఉండే అవకాశం ఉంది .అయితే 2018లో జరిగిన ఎన్నికల్లో ఈ రెండు సామాజిక వర్గాలు ఎవ్వరి వైపుగా మొగ్గుచూపారో తెలియదు కాని ఈసారి ఈవర్గాల ఓట్లు గతంలో వేసిన పార్టీకి కాకుండా మరోపార్టీకి ఓట్లువేస్తే ఫలితాలలో తేడా వచ్చెఅవకాశం ఉంది.మోడి సభవల్ల ఓట్లు తారుమరు అయ్యేఅవకాలేఎక్కువ కన్పిస్తున్నాయి బిజెపి అభ్యర్దిలో మాత్రం ఈ సభను అదేవిదంగా మానుకోటలో బలమైన ఓటుబ్యాంకు ఉన్న సామాజిక వర్గాలుఈసభకు వారే స్వచ్ఛందంగా రావడం సభకు ముందు వరుసలోనే ఉండి మోడి గొంతుతో గొంతుకల్పడం ఇదింతా చూస్తుంటే బిజెపి అభ్యర్ది హుస్సేన్ నాయక్‌లో కొంత అశలు పెరిగినప్పటికి,బిఅర్ఎస్ కాంగ్రెస్‌లో మాత్రం ఏదోఒక పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో గతంలో ఈ ఓట్లు ఏపార్టీకి పడ్డాయో అనేది కూడా అర్థగాని స్థితి. దీంతో కాంగ్రెస్ బిఅర్ఎస్ నాయకులు మాత్రం కొంత గందరగోళంగా ఉన్నారు.చివరికి ఈరెండు సామాజికవర్గాల వల్ల కాంగ్రెస్, బిఅర్ఎస్‌లో ఏపార్టీకి నష్టం జరుతుందో చూడాలి. దేశ ప్రదాని మానుకోటకు మెదటిసారిగా రావడంతో మోడిని చూడటం కోసం కూడా జిల్లాతో పాటు పట్టణంలోని అనేకమంది పార్టీలకు అతితీతంగా వచ్చారు.మొత్తానికి సభకుఅంచనాకు మించి జనం రావడం, ఇదే సమయంలో కార్యకర్తల్లో జనంలో మోడి జోష్ నింపడం బిజెపి నేతల్లో పట్టరాని సంతోషం వ్యక్తమైంది. ఈ సభలో మహబూబాబాద్,పినపాక,ఇల్లందు,ములుగు,డోర్నకల్ ఎమ్మెల్యేలఅభ్యర్దులతోపాటు గరికపాటి మోహన్‌రావు, రాచంద్రునాయక్ ,రాజవర్దన్‌రెడ్డి ఎమ్మెల్యేఅభ్యర్దులు గిరిజనుల తెలంగాణ గాందీ రవింద్రనాయక్,హుస్సేన్‌నాయక్ సంగీతతో పాటు రాష్ట జిల్లా నాయకులు శ్యాం, కిరణ్ సందీప్ ఉన్నారు.




## పాల్వంచలో భగవద్గీత కంఠస్త పోటీలు



**పాల్వంచ, నవంబర్ 27 – ప్రభాతవార్త:**
పాల్వంచలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్త పోటీలు నిర్వహించారు. విద్యార్థులు నాలుగు విభాగాల నుంచి ఒక్కొక్క విభాగాలు నుంచి 3 మంది విజేతల చొప్పున 12 మంది విజేతలుగా నిలిచారు. ఈ విజేతలు అందరూ డిసెంబర్ 10వ తేదీన కొత్తగూడెంలోని వివేకానంద విద్యాలయంలో జిల్లాస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని వీహెచ్‌పీ కార్యదర్శి గంగాధరి సీత తెలిపారు.

## అవినీతిపరులను జైలుకు పంపుతాం

**ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్**
కెసిఅర్ ప్రభుత్వంను ప్రజలు ఏ మాత్రం భరించే స్థితిలో లేరని ఈ ప్రభుత్వంను విసిరి పారేయడానికి సిద్దంగా ఉన్నారని డిసెంబరు 3తర్వాత ఈ ప్రభుత్వం కనపడదని ప్రదాని నరేంద్ర మోడి అన్నారు.సోమవారం మానుకోట జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో ప్రదాని మాట్లాడుతూ తెలంగాణాను కాంగ్రెస్ బిఅర్ఎస్ కూడబలుకొని నాశం చేశారని తెలంగాణ ప్రజలు ఒకరోగాన్ని తగ్గించుకోవడం కోసం మరోరోగాన్ని తెచ్చుకోరని ఇది తెలంగాణ ప్రజల్లో కన్పిస్తుందని అందుకే ఈసారి ప్రజలు తెలంగాణాలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నారని నాకు నమ్మకం కూడా ఉందని అన్నారు.బిజెపి అదికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం బిసి సియంను చేస్తామని అదేవిదంగా అన్నివర్గాలకు అన్నిప్రాంతాలకు మంత్రి వర్గంలో ప్రదాన్యత ఇస్తామని తెలిపారు. మెదటి సారి తెలంగాణాలో బిజెపి ప్రభుత్వం రాబోతుందని అన్నారు.అవినీతి చేసిన బిఅర్ఎస్ నేతలను జైలుకు పంపడం ఖామని అయితే తెంలగాణాలో బిజెపి ప్రభుత్వం వచ్చినవెంటనే కెసిఅర్ కుటంబంను ఇరిగేషన్ కుంభకోణంలో భూమాఫీయాలో ఎడ్యూకేషన్‌లో పేపర్‌లీకులో అవినీతి చేసినవారందని విడిచిపెట్టమని అందుకు ప్రజలు బిజెపికి పట్టం కట్టాలని కోరారు.బిఅర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని ఈరెండు పార్టీలు మతరాజకీయాలు చేస్తూ అవినీతికి పాల్పడూతూ శాంతి భద్రలను నాశనం చేస్తున్నాయి. ఈ రెండు పార్టీలపట్ల ప్రజలు జాగురతతో ఉండాలని కోరారు.ఈరెండు పార్టీలు దళితులను బిసిలనుమోసం చేశారనిఅన్నారు. బిజెపి వనజాతి గౌరవం కోసం .స్వాతంత్రసమరయోదుల కోసం రాంజీ,గోండు కొమరం బీమ్‌ల మ్యూజియంలను హైదరాబాద్‌లో తయారు అవుతందని సమ్మక్క సారలమ్మమేడారం జాతరను ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చెందడం కోసం ములుగులో గిరిజన యూనివర్శిటికి సమ్మక్క సారలమ్మ పేరును ఏర్పాటు చేశానని తెలిపారు. మాదిగ సముదాయం పట్ల అన్యాయం జరిగిందని దీనిని తాముగుర్తించామని అందుకే ప్రభుత్వం ఒక కమిటినీ ఏర్పాచేసిందని దీనిపై సుప్రీంకోర్టులో న్యాయపరమైన పక్రియ పడుస్తుందని సామాజిక న్యాయంబిజెపితోనే సాద్యమన్నారు.సన్న చిన్నకారు రైతులకు నేరుగా తమ ప్రభుత్వం వారిఖాతాలోనే జమచేస్తుందన్నారు.పెట్రోలు డిజిల్ అహారదరలు పెరగినా ప్రజలమేలుకోసం తమ ప్రభుత్వం దరలను తగ్గించిందని యూరియాకుసంబందించి కూడా 300వందలు తగ్గించామన్నారు.కాని రాష్టంలోని బిఅర్ఎస్ ప్రభుత్వం వ్యాట్ తగ్గించలేదని దీన్ని బట్టె అర్దంచేసుకోచ్చు.ఈ ప్రభుత్వానికి ప్రజలపై ఏలాంటి ప్రేమ ఉందో అర్దం చేసుకోచ్చు. నీళ్ల ,నిదులు ,నియామకాల విషయంలో మోసం చేసిందని అందుకే తెలంగాణ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్‌ను ఇవ్వాలని అప్పుడే న్యాయం జరుతుందని అబివృద్ధి జరుతుంది పెట్టుబడులు వస్తాయి గ్రామాలు పట్టణాలు అబివృద్ధిచెందుతాయి.అదునిక మౌళిక వసతులు కల్పించబడుతాయి. మోసపోతే గోసపడుతరు. తెలంగాణ ప్రజలు ఈసారి బిజెపిని గెలిపించడం కోసం సిద్దంగా ఉన్నారనే దీమాను వ్యక్తం చేశారు,మానుకోటలో బిజెపి అభ్యర్దులను బారి మెజార్టీతో గెలిపించాలని కోరారు మోడి మాట్లాడటానికి ముందు మహబూబాబాద్ ఎమ్మెల్యేఅభ్యర్ది హుస్సేన్‌నాయక్ మాట్లాడారు.ఈ సభకు ప్రజలు బారిగా తరలిరావడంతో బిజెపి నేతల్లో అనందం కన్పించింది.

# అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ రావాలి

**- ప్రజలు చూపే ఆదరాభిమానాలు మరువలేనివి**

**- స్థానికంగా అండగా ఉండే నాయకుడిని నేనే : వనమా**

కొత్తగూడెం, నవంబర్ 27 - ప్రభాతవార్త:





కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పతకాలతో పాటు మరింతగా అభివృద్ధి కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని కొత్తగూఎం ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం నియోజకవర్గం పరిధిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఆయనకు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. మహిళలు వనమాకు ఎదురేగి పూల వర్షం కురిపిస్తూ మంగళహారతులు పట్టి వెంట నడిచారు. పార్టీ శ్రేణులు డప్పు వాయిద్యాలు, ధూంధాం పాటల నడుమ స్టెప్పులేస్తూ వనమా ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా పలు ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. సీఎంకేసీఆర్ ఆలోచనలతో రూపుదిద్దుకున్న అనేక సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, ప్రతీ కుటుంబంలో ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని పొందుతున్న వారు ఎవరో ఒకరు ఉన్నారని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆసరా పెన్షన్లు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపేందుకు కేసీఆర్ నాయకత్వంలో కృషి జరుగుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో కృషి జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో బడుగు, బలహీన వర్గాలకు ఎంతో దోహదపడుతుందని వివరించారు. ప్రధానంగా ఆసరా పెన్షన్లు పెంపు, కేసీఆర్ రైతుబీమా, రూ.5 లక్షల సాయం, అన్నపూర్ణ పథకం కింద సన్నబియ్యం సరఫరా, సౌభాగ్యలక్ష్మీ పథకం కింద మహిళలకు రూ.3 వేలు, కేసీఆర్ ఆరోగ్యరక్ష కింద రూ.15 లక్షల వరుకు వెసలుబాటు, గ్యాస్ సిలిండర్ రూ.400కే ఇవ్వడం లాంటివి ఎంతో ఆదర్శంగా నిలవబోతున్నాయన్నారు. ఈ ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

**-ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు**

**-పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 27 :



ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన మ్యానిఫెస్టో రూపొందించారని, బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో కొండంత భరోసా అని పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలం, మున్సిపాలిటీలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వం తెలంగాణకు శ్రీరామ రక్ష అని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూర్తి విధానాలతో ప్రజలను మభ్యపెట్టే మాయమాటలతో గ్రామాల్లోకి వస్తున్నారని వారిని నమ్మవద్దన్నారు. మునుపెన్నడూ లేని విధంగా పినపాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని ప్రతి గ్రామం రూపురేఖలు మారిపోయాని అన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రజలు అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. తొలుత ఆయా గ్రామాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు సిద్ధాంతాలను కాంగ్రెస్‌కు తాకట్టుపెట్టారు

**- కేవలం ఒక్క సీటు కోసం దిగజారిపోయారు**

**- స్వచ్ఛందంగానే మేమంతా బీఆర్ఎస్‌లో చేరాం**

**- విలేఖరుల సమావేశంలో కౌన్సిలర్లు**

కొత్తగూడెం, నవంబర్ 27 - ప్రభాతవార్త:




పొత్తులో భాగంగా కేవలం కొత్తగూడెం సీటు కోసం కమ్యూనిస్టు సిద్ధాంతాలను కాంగ్రెస్‌పార్టీకి సీపీఐ తాకట్టు పెట్టడం మాకు నచ్చకనే పార్టీనుంచి బయటికి వచ్చేశామని, డబ్బులకు ఆశయపడి రాలేదని కౌన్సిలర్లు స్పష్టం చేశారు. కొత్తగూడెంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్రతిపక్షంలో ఉన్నా కానీ పార్టీలకు అతీతంగా మా వార్డుల్లో అబివృద్ధి పనులు చేశారు. అందరూ సమానమే అంటూ వనమా వెంకటేశ్వరరావు మా వార్డులను అభివృద్ధి చేశారు. డ్రైన్లు, రోడ్లు, ఆస్పత్రులు కట్టించారు. ఇన్ని అభివృద్ధి పనులు చేసిన వనమాకు మేమంతా మద్దతు తెలుపుతున్నాం. నియోజకవర్గ ప్రజల అండదండలతో ముందుకు పోతున్న వనమా వెంకటేశ్వరరావు మరలా అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని అన్నారు. మమ్మల్ని ఆదరించి కేవలం వనమానే. ఆయన విధానాలు, ఆయన చేస్తున్న అబివృద్ధిపనులను చూసి స్వచ్చందంగానే పార్టీలో చేరాము. మాపైన బురద జల్లే ప్రయత్నాలు చేయడం సరికాదు. మేం డబ్బులకు అమ్ముడు పోయామని చెప్పడం సరికాదు. సీపీఐ నాయకులు మాటలు తూలవద్దు. ఖబడ్దార్... జాగ్రత్తగా మాట్లాడాలంటూ వారు హెచ్చరించారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు అన్నింటిని పొత్తులో భాగంగా తాకట్టు పెట్టింది ఎవరో అందరికీ తెలుసునని అన్నారు. మేమంతా డబ్బుల కోసం రాలేదు... మా వార్డుల అభివృద్ధి కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాం. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే వారైతే ఎందుకు పొత్తులు పెట్టుకుంటారు... ఎందుకు ఇలా దిగజారిపోతారని అన్నారు. మాకు ఏ పార్టీలో అయినా ఉండే హక్కు ఉంది, ఇది రాజ్యాంగం మాకు కల్పించిన హక్కు, మాపై బురద జల్లితే మీపై కూడా బురద పడుతుందని అన్నారు. వనమాను గెలిపించుకోవడం కోసం మేమంతా కష్టపడి పనిచేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు వై.శ్రీనివాసరెడ్డి, మాచర్ల రాజకుమారి, నేరెల్ల సమైక్య, బోయిన విజయకుమార్, పాలోజు సత్యనారాయణ చారీ, బీఆర్ఎస్ నాయకులు బీమా శ్రీధర్, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# జలగం వర్గీయులదాడి

**- బరిలో దిగిన గుండాల ప్రతినిధి**

**- గూడెంలో అరాచక రాజకీయ శక్తులు**

కొత్తగూడెం క్రైం, నవంబర్ 27 - ప్రభాతవార్త:

కొత్తగూడెంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శనివారం నాడు కొత్తగూడెం పట్టణంలోని 11వ వార్డులో ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకటరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో అదే ప్రాంతానికి చెందిన బానోత్ కిషన్ అతని చెల్లి అజ్మీరా సువాలీ ఇద్దరు ఆ ప్రాంతంలోని ఓ కిరాణా దుకాణం వద్ద కూర్చొని ఉన్నారు. ఇదే సమయంలో అడ్డుగా వస్తున్న ప్రచార ర్యాలీలో ఒక వృద్ధురాలు స్పృహతప్పి కింద పడిపోవడంతో అక్కడే ఉన్న ఆ ఇద్దరు ఆ వృద్ధురాలిని కూర్చోపెడుతుండగా జలగం వర్గీయులు కిషన్, సువాలీపై దాడి చేశారు. ఈ దాడిలో అన్నాచెల్లెళ్లకు తీవ్రమైన గాయాలయ్యాయి. వారిని వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జలగం వెంకట్రావ్ గెలుపొందితే గూడెంలో రౌడీయిజం లేకుండా చేస్తామని ప్రచార మాధ్యమాల ద్వారా ప్రలోభాలు పలికే రాజకీయ నాయకులకు ఇది తగునా... ప్రజలను మాయమాటలతో మభ్యపెడుతున్న నేపద్యంలో నిన్న జరిగిన ఘటన ఒక ఉదాహరణ. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ సమీకరణాలలో ఇటువంటి సంఘటనలు జరగడం ఆందోళనకు గురిచేసే అంశం. వీరిని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వారిని పరామర్శించారు. జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనపై పోలీసు అధికారులు బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

# పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగాకు టీఎస్ ఆఫ్తాలమిక్ అసిస్టెంట్ అసోసియేషన్ మద్దతు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 27 :



పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావును సోమవారం మణుగూరులో తెలంగాణ రాష్ట్ర ఆఫ్తాలమిక్ అసిస్టెంట్, అఫ్థోమెట్రిస్ట్ అసోసియేషన్ నాయకులు కలిసి మద్దతు తెలిపారు. ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రేగాకు మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాసిపాక రాజేష్, ఉపాధ్యక్షులు కడెం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ అభ్యర్థికి ఫార్వర్డ్ బ్లాక్ మద్దతు

కొత్తగూడెం, నవంబర్ 27 - ప్రభాతవార్త:



కొత్తగూడెంలో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆపార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రాంరాజ్ తెలిపారు. కొత్తగూడెంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీలు పోటీ చేసే చోట పోటీ చేయకూడదని నిర్ణయించిందని, అందుకు విరుద్ధంగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సురేంద్రరెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నియమ నిబంధనలను ఉల్లంఘించారని పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు బీఫాంల ఎలా కేటాయించారని ఆయన ప్రశ్నించారు. నేతాజీ ఆశయాలతో పనిచేస్తున్న ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బీ ఫాం ఒక వామపక్ష వ్యతిరేకికి కేటాయించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు.

# కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

**-ఈత మిత్రుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
గురుదక్షిణ ఫౌండేషన్ ప్రాంతం వద్ద బీఆర్ఎస్ నాయకులు కొదాటి గిరి ఆధ్వర్యంలో మున్నేరు ఈత మిత్రులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై, మాట్లాడారు. ఈత మిత్రులు నాకు మద్దతు తెలిపినదుకు ధన్యవాదాలు అని తెలిపారు. సుదీర్ఘకాలంగా మున్నేరు పరివాహక ప్రాంతం ప్రజల కష్టాలను శాశ్వతంగా దూరం చేసేందుకు రూ.690కోట్లతో మున్నేరుకు ఇరువైపులా ఆర్‌సీసీ కాంక్రీట్ వాల్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. దీనితోపాటు స్విమ్మర్స్‌కు ఆటంకం లేకుండా మెట్లు ఏర్పాటు చేసి, యువతులు, మహిళలకు ప్రత్యేకంగా దుస్తులు మార్చుకునే విధంగా గదులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. మున్నేరు వాల్ నిర్మాణం అనంతరం ఆధునీకరించి అందులో వాకింగ్ ట్రాక్, పార్క్స్, ఓపెన్ జిమ్, బోటింగ్ సదుపాయం కల్పించి పిల్లలు, పెద్దలకు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఈత మిత్రులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలువరు సీనియర్ స్విమ్మర్స్ అజయ్‌కి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దొండపాటి శ్రీనివాస్, సీనియర్ స్విమ్మర్స్ బోజెడ్ల ప్రభాకర్, సిరిపురపు బుజ్జి, దర్గయ్య, షేక్ జానీ, చింతనిప్పు రవి, కొల్లు మాధవరావు, నేలపట్ల భవానీ ప్రసాద్, గంధం బాబు, సునీల్, తోట వెంకటేశ్వరరావు, అమర్, రాయల సీతయ్య, సుబ్రహ్మణ్యం శర్మ, తూము శ్రీను, గాదె లక్ష్మినారాయణ, సయ్యద్ జానీమియా, సయ్యద్ షఫీ, దారపునేని రామారావు, యోగా మాస్టర్ రమేష్, యోగా అభ్యాసకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక వాడల్లో కూనంనేని ప్రచారం

**- సింగరేణిని కాపాడుకుందాం... కూనంనేని**





**కొత్తగూడెం, నవంబర్ 27 – ప్రభాతవార్త:**
కొత్తగూడెం ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కొత్తగూడెంలోని రుద్రంపూర్, రామవరంలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు. ఈ ప్రచార కార్యక్రమంలో సింగరేణి కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ కార్మికుల పాలిటి కల్పదేనువని, సింగరేణిలో నిధులను నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాలకు ఉపయోగిస్తు సంస్థ ఉన్న జిల్లాల్లో అభివృద్ధి పడకేసి నిధులను దారి మళ్లిస్తున్నారని అన్నారు. కార్మికులు తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మెలో ప్రపంచ అబ్బురపోయే విధంగా పోరాటాలు నినాదాలు చేసి తెలంగాణ సాధించిన విషయం విధితమే. కానీ ఈ ముఖ్యమంత్రి ఇంతటి ఘనత సాధించిన సింగరేణి కార్మికులను పట్టించుకుకుండా వారి కుటుంబాలను రోడ్డున పడనడ ప్రభుత్వానికి పట్టకుండా వ్యవహరించిన తీరు కార్మిక లోకానికి తీరని లోటని అన్నారు. కార్మికులకు రావాల్సిన లబ్ది పూర్తిస్థాయిలో ఇవ్వకుండా ప్రతీ ఆర్థిక సంవత్సరానికోసారి చర్చలు అంటూ జరిపి అటు నాయకులను, ఇటు కార్మికులను అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు ఉన్నాయని, నాడు సింగరేణి సంస్థ ఎంతో మంది కుటుంబాలలో ఆనందం నింపిన సిరుల తల్లి అన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టినట్లే చేపట్టి అందులో ఎన్నో రకాల లొసుగులను దాచి ఉంచి కార్మికుల పిల్లలకు పూర్తి స్థాయిలో ఉద్యోగాలు ఇవ్వలేక టీఆర్ఎస్ పార్టీ కార్మికులకు అన్యాయం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ స్కీములను ఖచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కంకికొడవలి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# విజయం దిశగా వీరయ్య..!

**-ఏజెన్సీలో అందరి నోటా ఇదే మాట**
**-అనూహ్యంగా పెరిగిన కాంగ్రెస్ గ్రాఫ్**
**-ప్రతి ఇంట కాంగ్రెసన మ్యానిఫెస్టో ముచ్చటే**
**-వీరయ్య గెలిస్తే మంత్రి అయ్యే ఛాన్స్ అని జోరు ప్రచారం**
**-నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎదురీత**



**భద్రాచలం ప్రభాతవార్త:**
భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య విజయం దాదాపు ఖాయమన్న చర్చ సర్వత్ర జరుగుతోంది. ఏ నోట విన్న ఇదే మాట వినిపిస్తోంది. ఏజెన్సీలో కాంగ్రెస్ గ్రాఫ్ విపరీతంగా పెరిగింది. కాంగ్రెస్ మేనిఫెస్టో నియోజకవర్గ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఏ ఇంట చూసినా ఆరు గ్యారెంటీల ముచ్చటే. ఇందిరమ్మ రాజ్యంలో ఇకనైనా తమ సమస్యలు గట్టెక్కితాయన్న బలమైన వాదన తెరపైకి వచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సమీప బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావుపై పొదెం దాదాపు 12వేలకు పైగా మెజార్టీతో గెలుపొందారు. భద్రాచలం కాంగ్రెస్ టికెట్ ఆనాడు ఆఖరి నిమిషంలో ఖరారు కావడంతో ఎన్నికలకు ముందు కేవలం 13 రోజుల ముందే భద్రాచలం వచ్చిన పొదెంకు ఆ ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. డాక్టర్ తెల్లం వెంకట్రావుకు చుక్కలు చూపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలోని వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాలల్లో పొదెందే పైచేయిగా నిలిచింది. ఈ ఐదేళ్లపాటు భద్రాచలం నియోజకవర్గం ప్రజలను అంటిపెట్టుకొని పొదెం ముందుకు సాగారు. నమ్మకానికి నిలువుటద్దంగా నిలిచారు. ఎంతమంది జెండాలు మార్చినా మూడు రంగుల జెండా విడవకుండా అసలు సిసలైన కాంగ్రెస్ కార్యకర్తగా నిలబడ్డారు. అందుకే ఏజెన్సీ ప్రజలకు వీరయ్య అంటే ఎంతో నమ్మకం ఏర్పడింది. గత అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక ఇక డాక్టర్ తెల్లం వెంకట్రావు తన ఆసుపత్రికే పరిమితమయ్యారు. ఏనాడూ నియోజకవర్గంలో తిరిగిన సందర్భం లేదు. సరి కదా పార్టీల మీద పార్టీలు మారారు అన్న అపవాదు తెల్లం మూట కట్టుకున్నారు. బీఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వచ్చి, మళ్లీ కొద్ది రోజుల్లోనే ఎమ్మెల్యే టికెట్ కోసం మాత్రమే బీఆర్ ఎస్‌లో చేరారు. ఎన్నికల అప్పుడు మాత్రమే హడావుడి చేసే తెల్లంపై, ఆ పార్టీ నేతలే గుర్రుమంటున్నారు. కొందరైతే డాక్టర్ తెల్లంకు బీఆర్ఎస్ టికెట్ కేటాయింపు జీర్ణించుకోలేక పార్టీలు మారిన సందర్భాలు ఉన్నాయి. మరి కొందరు తప్పనిసరి పరిస్థితుల్లో ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు. పార్టీల మారే చరిత్ర ఉన్న డాక్టర్ తెల్లంకు ఈసారి నియోజకవర్గంలో బాగా వ్యతిరేక గాలి వీస్తోంది. రాజీకయ నేత లక్షణం ఒక్కటి కూడా తెల్లంలో లేదని పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా పొదెం హవా కొనసాగుతుండటంతో బీఆర్ఎస్‌లో నిరాశ నిస్పృహలు వాటిల్లాయి. ఇదిలా ఉండగా ఈసారి వీరయ్య గెలిస్తే, సీనియర్ కాంగ్రెస్ నేత కాబట్టి, అత్యధిక సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీనియర్ కనుక రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీరే ఎక్కువ మంత్రి పదవి ఖాయమన్న చర్చ జోరుగా సాగుతోంది. అదే జరిగితే భద్రాచలం నియో జకవర్గం అభివృద్ధి ఇక నల్లేరుపై నడికేనని, ఈసా రి ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌ని ఇక్కడ గెలిపి ంచుకోవాలని స్థానిక ప్రజలు నిర్ణయం తీసుకో వడంతో బీఆర్ఎస్ నియోజకవర్గంలో ఎదు రీతేస ˘నిపలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.






## ఎన్నికల ప్రచారం నిర్వహించిన సీపీఐ నారాయణ

**కొత్తగూడెం, నవంబర్ 27 – ప్రభాతవార్త:**
పట్టణంలోని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్, రైతుబజార్‌లలో ఆయన ప్రచారం చేపట్టారు. 45 సంవత్సరాలుగా కొత్తగూడెం పట్టణంలోని కార్మిక కర్షక వర్గాలకు వెన్నుదన్నుగా ఉండి వారి సమస్యలపై పోరాటం సాగించిన ఈ నాయకుడికి కొత్తగూడెం ప్రజలు పట్టం కట్టాలని సాంబశివరావు మచ్చలేని మనిషి నిరంతర శ్రామికుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఈ ప్రాంతంలో పేరుగాంచిన గొప్ప నాయకుడు అని అన్నారు. కాంగ్రెస్, సీపీఎం, టీజేఎస్, టీడీపీ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీలు బలపరుస్తున్న సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావును ఈ నెల 30న జరగబోవు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**– కాంగ్రెస్‌నేత పోట్ల సంపూర్ణ మద్దతు...**

కాంగ్రెస్, ఇతర మిత్రపక్షాలు బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు పోట్ల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి ప్రశాంతత, ఆస్తుల రక్షణ కోసం సాంబశివరావు గెలుపు అవసరమని కోరారు. పట్టణంలోని బాబూక్యాంప్ కార్యాలయంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కే.నారాయణ, కొత్తగూడెం అభ్యర్థి కూనంనేని సాంబశివరావు సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు తదితరులతో పోట్ల సమావేశమయ్యారు.

## జోరందుకున్న జలగం ప్రచారం

**- బాణసంచాలు కాలుస్తూ ప్రచారంలో పాల్గొన్న అనుచరులు**

**కొత్తగూడెం, నవంబర్ 27 – ప్రభాతవార్త:**



ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల ప్రచారంలో భాగంగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు ప్రచారంలో మరింత ముందుకు దూసుకుపోతున్నారు. సింహం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. సోమవారం రాత్రి కొత్తగూడెం పట్టణంలోని చిన్నబజార్, పెద్దబజార్, ఎంజీరోడ్ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించి వర్తక, వ్యాపారులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా అనుచరులు బాణసంచాలు కాల్చడంతో విజయోత్సవ ర్యాలీని తలపించేలా ప్రచారం కొనసాగింది. పాల్వంచ మండలంలోని కోడిపుంజుల వాగు, దేవ్యాతండా, పూసల తండా, కొత్తగూడెంలోని 23వ వార్డు, 35వ వార్డు, రైతుబజార్, లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీనగర్, ప్రశాంతినగర్ పంచాయతీల్లో, కొత్తగూడెం పెద్దబజార్, చుంచుపల్లి బజారాహిల్స్ (చుంచుపల్లి), సుజాతనగర్ పంచాయతీలో, ఇందిరాకాలనీ, 34, 36 వార్డులు, ఎల్ఐసీ బజార్, కొత్తగూడెం చిన్నబజార్, నేతాజీ మార్కెట్, సుజాతనగర్ హరిజనవాడలో ఆయన ప్రచారం కొనసాగింది.




## పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్



పినపాక, నవంబర్ 27, ప్రభాతవార్త

ఏడూళ్ల బయ్యారం పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ మల్లారం గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహిస్తూ ప్రజలకు ఎన్నికల అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్నికల శాంతియుతంగా జరిగే విధంగా మండలంలోని ప్రజలు అందరూ అధికారులకు సహకరించాలని కోరారు. ప్రజలకు యువత ఎన్నికలపై అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా మద్యం దుకాణాల్లో (బెల్ట్‌షాపు) నిర్వాహకులు అమ్మకాలు నిషేధం కాబట్టి అమ్మకాలు నిర్వహించ రాదని, ఎవరైనా అతిక్రమించి మద్యం అమ్మకాలు నిర్వహించినట్టయితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఓటర్లు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు.

## టపాసులు పేలి యువకుడికి గాయాలు

పినపాక, నవంబర్ 27, ప్రభాతవార్త

దీపావళి టపాసులు పేలి ఒక యువకుడు గాయాల పాలైన ఘటన సోమవారం జరిగింది. స్థానికులు, కుటుంబీలకులు తెలిపిన వివరాల ప్రకారం గడ్డంపల్లి గ్రామానికి చెందిన కొమరం వినయ్ దీపావలికి తీసుకొచ్చిన టపాసులు మిగిలి ఉండగా వాటిని కాల్చే క్రమంలో చేతిలో బాంబు పేలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు మణుగూరు ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించినట్లు తెలిపారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

కరకగూడెం,ప్రభాతవార్త:



కార్తీక పౌర్ణమి సందర్భంగా కరకగూడెం మండలంలోని రాళ్లవాగు పెద్దమ్మతల్లి ఆలయం, సమ్మక్క, సారలమ్మ గట్టువద్ద సోమవారం ఉదయం నుంచే మహిళలు కార్తీకపౌర్ణమి వేడుకలను భక్తీ శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తులసి చెట్టుకు చెరుకుఆకులు, బంతిపూలు, మామిడి ఆకులతో అందంగా అలంకరించారు. దీపారాధన చేశారు. సమ్మక్క, సారలమ్మ ఆలయం వద్ద జాతర నిర్వహించారు..

## బాలాజీ టెక్నోస్కూల్‌లో స్పోర్ట్స్ మీట్

నర్సంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త

ఆటలే ఆరోగ్య రహస్యం,ఆనందానికి మార్గం,ప్రతిరోజు ఒక గంట ఆటలు ఆడేవారికి ఎలాంటి జబ్బులు దరిచేరవని ఏసిపి పి.తిర్మల్ అన్నారు.లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నోస్కూల్‌లో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమ ప్రారంభ సభలో వారు పాల్గొని మాట్లాడారు.ఆటలు బాలబాలిక మధ్య సుహృద్భావన కలిగించి మంచి స్నేహ వాతావరణాన్ని కలిగిస్తుందని,ఆటల్లో గెలుపొందడమే ముఖ్యం కాదని ప్రతి ఒక్కరూ పాల్గొని మీమీ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని అన్నారు.స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా ఏసిపి విద్యార్థుల గౌరవవందనం స్వీకరంచారు.అదే విధంగా ఈ కార్యక్రమంలో నర్సంపేట సిఐ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ రోజూ ఒక గంటపాటు యోగా చేస్తే మానసిక ప్రశాంతత చేకూరుతుందని,చేయి చేయి కలిపి ఆడండి దేశ ప్రగతికి పాటుపడండి అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటైనా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.జ్యోతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పలువురు పేరెంట్స్ పాల్గొన్నారు.

# ఓటేయాలంటే ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరి

### సమాచారం తెలుసుకునేందుకే ఓటరు చీటి



పినపాక, నవంబర్ 27, ప్రభాతవార్త

ఓటు వేయడానికి వెళ్ళే వారు చాలా మంది తమకు బిఎల్ఓలు ఇచ్చిన ఓటరు చీటి పట్టుకుని కేంద్రానికి వెళ్తారు. గంటల కొద్ది వరుసలో నిల్చొని తీరా పోలింగ్ కేంద్రం లోపలికి వెళ్ళినతర్వాత ఎన్నికల అధికారి ఓటరు చీటి కాకుండా ఇంకా ఇతర గుర్తింపు కార్డు ఏదైనా ఉందా అని అడిగితే చాలామంది దగ్గర నుంచి లేదు అని సమాధానం వస్తుంది. ఓటేయడానికి ఏదో ఒక గుర్తింపు కార్డు కావాలంటే మళ్ళీ వెనకకు వచ్చి ఇబ్బందులు పడటం మనం చూస్తూవుంటాం. అందుకే ఓటేయాలంటే తప్పనిసరిగా సంబంధిత ఓటరు ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు వెంట ఉంచుకోవాల్సిందే ఎన్నికల అధికారులు అందజేస్తున్న చీటి పోలింగ్ కేంద్రం, జాబితాలో ఓటరు క్రమసంఖ్య తదితర సమాచారం తెలుసుకునేందుకు మాత్రమే ఉపయోగపడుతుంది. అందుకే ఎన్నిక సంఘం 12 గుర్తింపు కార్డులను సూచించింది.

### ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు కార్డులివే....

1. ఓటరు ఫోటో గుర్తింపు కార్డు, 2. ఆధార్‌కార్డు, 3, ఉపాధిహామీజాబ్‌కార్డు, 4. బ్యాంకు, తపాల ఖాతా కార్డు, 5. డ్రైవింగ్ లైసెన్స్,పాన్‌కార్డు, కేంద్ర మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్యభీమా స్మార్టకార్డు, 6. భారతీయ పాస్‌పోర్టు, 7, ఫోటోతో కూడిన ఫించను పత్రం, 8, ఎంపి, ఎమ్మెల్యేలకు జారీచేసేగుర్తింపు కార్డు, 9, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ కార్డు, 10, ప్రత్యేక వైకల్యం కలిగిన దివ్యాంగులకు కేంద్ర న్యాయ సాధికారిత మంత్రిత్వ శాఖ జారీచేసే యూనిక్ డిజిటల్ కార్డు.

# దొరల గడీలను బద్దలు కొట్టాలి

**బిఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి రాజకీయ పార్టీలే**

**బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యం కోసం బీజేపీకి ఓటేద్దాం**

**మన ఆడబిడ్డ కీర్తిరెడ్డిని గెలిపించుకుందాం**

భూపాలపల్లి, నవంబర్27, ప్రభాతవార్త

బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీలు అవినీతి రాజకీయ పార్టీలే అని, బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యం కోసం బీజేపి ఓటేద్దామని భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్ధి చందుపట్ల కీర్తీరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో పెద్ద ఎత్తున రోడ్ షో నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రోడ్డులో బీజేపీ అభ్యర్ధి ప్రచారం నిర్వహించి బీజేపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ కుటుంబపాలన వలన సింగరేణి సర్వనాశనం జరిగిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3 వేల 500 కోట్ల మిగులు బడ్జెట్ కలిగి కళకలలాడిన సింగరేణి సంస్థను కేసిఆర్ ప్రభుత్వం దోపిడి అవినీతితో నేడు యాజమాన్యం బ్యాంకుల వద్ద 10 వేల



800 కోట్లు అప్పులు తెచ్చి సింగరేణి నిండా మునిగేందుకు కారణమయ్యారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం జూలై 2023 వరకు విద్యుత్ కంపనీలు బకాయి పడ్డాయని, టిఎస్ జెన్‌కో 5 వేల 83 కోట్లు, టిఎస్‌పిసిసి 25 వేల 500 కోట్ల రూపాయలు బకాయి పడ్డాయని ఆరోపించారు. బకాయి పడిన 26 వేల కోట్లతో సింగరేణిలో 55 నూతన బొగ్గు గనులు తవ్వే అవకాశం ఉందని, 5 వేల మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు రావాలని చెప్పారని, వారసత్వ ఉద్యోగాల పేరుతో మెడికల్ బోర్డు మాఫియాతో కార్మికుల రక్తం తాగుతున్న కేసిఆర్ సర్కార్‌ను ఈ ఎన్నికల్లో సాగనంపాలన్నారు. కోలిండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు రోజుకు 967 చెల్లిస్తుండగా సింగరేణిలో మాత్రం 470 చెల్లించటం ఎంత దోపిడికి గురవుతున్నారో ఆలోచించుకోవాలని కోరారు. ఓపెన్‌కాస్టుల్లో కాంట్రాక్ట్ వారితో బొగ్గ వెలికితీత పనులను అప్పగించటంలో బిఆర్ఎస్ పాత్ర ఉందని అరోపించారు. అంతే కాకుండా కాంగ్రేస్ దేశంలో పదవిలో కొనసాగిన క్రమంలో అనేక కుంభకోణాలు చేయటం వలన దేశ ఆర్ధిక వ్యవస్థకు ఎన్నో కోట్లు నష్టం జరిగిందని, ఈ క్రమంలో కుంభకోణాల కాంగ్రేస్, అవినీతి బిఆర్ఎస్‌లకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని చందుపట్ల కీర్తీరెడ్డి కోరారు. ఈ ప్రచారంలో జిల్లా అద్యక్షుడు కన్నం యుగేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, ఇతర నాయకులు పాల్గోన్నారు.


# కలకలం రేపిన మావోల వాల్ పోస్టర్లు

**-బూటకపు ఎన్నికలను బహిష్కరించాలని కరపత్రాల్లో పేర్కొన్న వైనం**

**-మహదేవపూర్ ఏరియా కమిటీ పేరిట వెలిసిన మావోల వాల్ పోస్టర్లు**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

గురువారం జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల మండలంలో మావోయిస్టు పార్టీ పేరిట వెలిసిన కరపత్రాలు జిల్లాలో కలకలం రేకెత్తిస్తోంది. ఎన్నికల దృష్ట్యా ఇప్పటికే మారు మూల అటవీ ప్రాంతాల్లోని గ్రామాల్లో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినప్పటికీని మావోల కరపత్రాలు వెలువడంతో ఒక్కసారిగా పోలీసులు అలెర్ట్ అయ్యారు. కరపత్రాల విషయంలో పోలీసులు ఆరా తీస్తు, అనుమానితులను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. పలిమెల మండలం ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న నేపథ్యంలో ప్రస్తుత రాజకీయ ఎన్నికల నేపథ్యంలో కరపత్రాలు వెలువడడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ములుగు జిల్లాలో మావోయిస్టుల పేరుతో బూటకపు ఎన్నికలను నిలిపి వేయాలని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెలలో కరపత్రాలు వెలువడ్డాయి. సోమవారం తెల్లవారేసరికి పలిమెల మండలకేంద్రంలో సర్వాయిపేట రహదారిలో ఒకచోట, కల్వర్టుకు మరో ప్రదేశంలో మావోయిస్టు ఏటూరునాగారం మహదేవపూర్ ఏరియా కమిటీ పేరిట వాల్ పోస్టర్‌లు వెలి శాయి. విడుదల చేసిన పోస్టర్‌లలో దళితులారా ఓట్ల కోసం వస్తున్న రాజకీయ పార్టీల నాయకులను నిలదీసి సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించేంత వరకు బూటకపు



ఎన్నికలను బహిష్కరించండని, సమాజంలో వివిక్ష, సాంఘీక బలవంతాలను రూపుమాపుగ లరా అని ప్రశ్నించాలని లేఖలో ఉంది. భూమి లేని దళితులకు 5ఎకరాల సాగు భూమిని ఇస్తారా..? ఎస్సీల్లో ఏబీసీడి వర్గీకరణ అమలు చేస్తారా..దళిత పేదలందరికీ దళితబంధు వర్తింపజేయగలరా అంటూ ఇట్టి డిమాండ్లను పరిష్కరించాలని పాలక పార్టీల ముందు పెట్టి ప్రశ్నించాలని పోస్టర్లు వెలిశాయి. దీంతో మావోల కరపత్రాలు వేయడంతో, ఎప్పుడూ ఏక్షణం ఏం జరుగుతుందోనని, అటవీ గ్రామాల్లోని ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది.

# హరిహరక్షేత్రంలో వైభవోపేతంగా
# కార్తీక పౌర్ణమి వేడుకలు

-దీపాలతో అలరారిన హరిహరక్షేత్రం..

ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని హరిహర క్షేత్ర ఆలయం ఆధ్యాత్మికతను సంతరించుకుంది..కార్తీక పౌర్ణమికి తోడు సోమవారం కావడంతో తెల్లవారుజామునుంచే భక్తులు శివాలయాలకు భక్తులు పోటెత్తారు..పట్టణంలోని హరిహర క్షేత్రంతోపాటు పాతశివాలయం, మార్కెట్ శివాలయం, ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలోని విజయ విఘ్నేశ్వర ఆలయం భక్తులతోపాటు అయ్యప్ప





మాలదారులతో కిటకిటలాడాయి. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు తెల్లవారుజామునే ఆలయాలకు చేరుకుని దీపాలను వెలిగించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అంతే కాకుండా హరిహర క్షేత్ర ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపోత్సవ వేడుకల్లో ఇల్లెందు డీఎస్పీ సతీమణి పాల్గొని దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలను చేశారు. ఈ పూజల్లో ఆలయ చైర్మెన్ లోఫ్ కృష్ణ పాల్గొని పూజాకార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ కృష్ణ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు కార్తీక దీపోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. తెల్లవారుజామునుంచే ఆలయానికి భక్తులు పోటెత్తారని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను చేశామన్నారు. ఈ కార్తీక దీపోత్సవ వేడుకలకు డీఎస్పీ సతీమణి రావడం సంతోషకరమన్నారు. హరిహర క్షేత్రంలో కొలువుదీరిన శివుడికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలను నిర్వహించారు. భక్తులు సైతం ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో పాల్గొని శివయ్యకు పూజలు చేశారు.

# అవినీతిపరులను జైలుకు పంపుతాం

- కెసిఆర్ ప్రభుత్వాన్ని విసిరిపారేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు- డిసెంబరు 3తర్వాత కనపడదు

-బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే -మానుకోట సభలో మోడి

ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్

కెసిఆర్ ప్రభుత్వంను ప్రజలు ఏ మాత్రం భరించే స్థితిలో లేరని ఈ ప్రభుత్వంను విసిరి పారేయడానికి సిద్ధంగా ఉన్నారని డిసెంబరు 3తర్వాత ఈ ప్రభుత్వం కనపడదని ప్రధాని నరేంద్ర మోడి అన్నారు.సోమవారం మానుకోట జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ తెలంగాణాను కాంగ్రెస్ బిఆర్ఎస్ కూడబలుకొని నాశం చేశారని తెలంగాణ ప్రజలు ఒకరోగాన్ని తగ్గించుకోవడం కోసం మరోరోగాన్ని తెచ్చుకోరని ఇది తెలంగాణ ప్రజల్లో కన్పిస్తుందని అందుకే ఈసారి ప్రజలు తెలంగాణాలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నారని నాకు నమ్మకం కూడా ఉందని అన్నారు.బిజెపి అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం బిసి సియంను చేస్తామని అదేవిధంగా అన్నివర్గాలకు అన్నిప్రాంతాలకు మంత్రి వర్గంలో ప్రధాన్యత ఇస్తామని తెలిపారు. మెదటి సారి తెలంగాణాలో బిజెపి ప్రభుత్వం రాబోతుందని అన్నారు.అవినీతి చేసిన బిఆర్ఎస్ నేతలను జైలుకు పంపడం ఖామని అయితే





తెలంగాణాలో బిజెపి ప్రభుత్వం వచ్చినవెంటనే కెసిఆర్ కుటుంబంను ఇరిగేషన్ కుంభకోణంలో భూమాఫీయాలో ఎడ్యూకేషన్‌లో పేపర్‌లీకులో అవినీతి చేసినవారందని విడిచిపెట్టమని అందుకు ప్రజలు బిజెపికి పట్టం కట్టాలని కోరారు.బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని ఈరెండు పార్టీలు మతరాజకీయాలు చేస్తూ అవినీతికి పాల్పడుతూ శాంతి భద్రతలను నాశనం చేస్తున్నాయి. ఈ రెండు పార్టీలపట్ల ప్రజలు జాగురతతో ఉండాలని కోరారు.ఈరెండు పార్టీలు దళితులను బిసిలనుమోసం చేశారనిఅన్నారు. బిజెపి వనజాతి గౌరవం కోసం .స్వాతంత్రసమరయోదుల కోసం రాంజీ,గోండు కొమరం బీమ్‌ల మ్యూజియంలను హైదరాబాద్‌లో తయారు అవుతుందని సమ్మక్క



సారలమ్మమేడారం జాతరను ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చెందడం కోసం ములుగులో గిరిజన యూనివర్శిటికి సమ్మక్క సారలమ్మ పేరును ఏర్పాటు చేశానని తెలిపారు. మాదిగ సముదాయం పట్ల అన్యాయం జరిగిందని దీనిని తాముగుర్తించామని అందుకే ప్రభుత్వం ఒక కమిటిని ఏర్పాచేసిందని దీనిపై సుప్రీంకోర్టులో న్యాయపరమైన ప్రక్రియ పడుస్తుందని సామాజిక న్యాయంబిజెపితోనే సాధ్యమన్నారు.సన్న చిన్నకారు రైతులకు నేరుగా తమ ప్రభుత్వం వారిఖాతాలోనే జమచేస్తుందన్నారు.పెట్రోలు డిజిల్ అహారదరలు పెరిగినా ప్రజలమేలుకోసం తమ ప్రభుత్వం దరలను తగ్గించిందని యూరియాకుసంబందించి కూడా 300వందలు తగ్గించామన్నారు.కాని రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యాట్ తగ్గించలేదని దీన్ని బట్టి అర్ధంచేసుకోచ్చు.ఈ ప్రభుత్వానికి ప్రజలపై ఏలాంటి ప్రేమ ఉందో అర్ధం చేసుకోచ్చు. నీళ్ల ,నిదులు ,నియామకాల విషయంలో మోసం చేసిందని అందుకే తెలంగాణ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్‌ను ఇవ్వాలని అప్పుడే న్యాయం జరుతుందని అబివృద్ధి జరుతుంది పెట్టుబడులు వస్తాయి గ్రామాలు పట్టణాలు అబివృద్ధిచెందుతాయి.అదునిక మౌళిక వసతులు కల్పించబడుతాయి. మోసపోతే గోసపడుతరు. తెలంగాణ ప్రజలు ఈసారి బిజెపిని గెలిపించడం కోసం సిద్ధంగా ఉన్నారనే దీమాను వ్యక్తం చేశారు.మానుకోటలో బిజెపి అభ్యర్థులను బారి మెజార్టీతో గెలిపించాలని కోరారు మోడి మాట్లడటానికి ముందు మహబూబాబాద్ ఎమ్మేల్యేఅభ్యర్ధి హుస్సేన్‌నాయక్ మాట్లాడారు.ఈ సభకు ప్రజలు బారిగా తరలిరావడంతో బిజెపి నేతల్లో ఆనందం కన్పించింది.





## పోలీసుల ఆధ్వర్యంలో ప్లాగ్ మార్చ్



పినపాక, నవంబర్ 27, ప్రభాతవార్త

ఏడూళ్ల బయ్యారం పోలీసుల ఆధ్వర్యంలో ప్లాగ్ మార్చ్ మల్లారం గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ ప్లాగ్‌మార్చ్ కార్యక్రమం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహిస్తూ ప్రజలకు ఎన్నికల అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్నికల శాంతియుతంగా జరిగే విధంగా మండలంలోని ప్రజలు అందరూ అధికారులకు సహకరించాలని కోరారు. ప్రజలకు యువత ఎన్నికలపై అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా మద్యం దుకాణాల్లో (బెల్ట్‌షాపు) నిర్వాహకులు అమ్మకాలు నిషేధం కాబట్టి అమ్మకాలు నిర్వహించ రాదని, ఎవరైనా అతిక్రమించి మద్యం అమ్మకాలు నిర్వహించినట్లయితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఓటర్లు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు.

## టపాసులు పేలి యువకుడికి గాయాలు

పినపాక, నవంబర్ 27, ప్రభాతవార్త

దీపావళి టపాసులు పేలి ఒక యువకుడు గాయాల పాలైన ఘటన సోమవారం జరిగింది. స్థానికులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం గడ్డంపల్లి గ్రామానికి చెందిన కొమరం వినయ్ దీపావళికి తీసుకొచ్చిన టపాసులు మిగిలి ఉండగా వాటిని కాల్చే క్రమంలో చేతిలో బాంబు పేలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు మణుగూరు ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించినట్లు తెలిపారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

కరకగూడెం,ప్రభాతవార్త:



కార్తీక పౌర్ణమి సందర్భంగా కరకగూడెం మండలంలోని రాళ్లవాగు పెద్దమ్మతల్లి ఆలయం, సమ్మక్క, సారలమ్మ గట్టువద్ద సోమవారం ఉదయం నుంచే మహిళలు కార్తీకపౌర్ణమి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తులసి చెట్టుకు చెరుకుశకులు, బంతిపూలు, మామిడి ఆకులతో అందంగా అలంక రించారు. దీపారాదన చేశారు. సమ్మక్క, సారలమ్మ ఆలయం వద్ద జాతర నిర్వహించారు..

# తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది: మురళీనాయక్

**మహబూబాబాద్,నవంబర్27,ప్రభాతవార్త**
రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని తద్వారా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని 29వ వార్డులో సిపిఐ నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించగా కాలనీవాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీకి వస్తున్న ఆధరణ చూస్తుంటే సంతోషంగా ఉందని ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరుగ్యారెంటిలను వెంటనే అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. హరీష్‌రావు చేసిన వాఖ్యలతో రైతులకు అన్యాయం జరిగిందని రైతుబంధు రాకుండా చేశారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి మీకు ఎప్పుడూ అందుబాటులో ఉండే మీ బిడ్డను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో


మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమామురళినాయక్, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కన్నుల పండువగా కార్తీక దీపోత్సవం

**గార్ల, నవంబర్27 ప్రభాతవార్త**
మండల పరిధి మర్రిగూడెం, పుల్లూరు శివాలయాల్లో, మండల కేంద్రంలోని శ్రీభవానీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో ఆదివారం సాయంత్రం, సోమవారం తెల్లవారుజాము నుండి మహిళలు భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా కార్తీక దీపోత్సవం నిర్వహించారు. కార్తీమాసోత్సవాలలో భాగంగా కార్తిక మాసంలోని కార్తికపౌర్ణమి శివుడికి ఎంతో ఇష్టమైన రోజు సోమవారం రావడంతో తెల్లవారు జామునే మండలంలో శివుని ఆలయాలు భక్తులతో కిటకిలాడాయి. మహిళలు తెల్లవారు జామునే తలంటు స్నానాలు ఆచరించి మండల కేంద్రం, మర్రిగూడెం శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి, శ్రీదుర్గా రామలింగేశ్వర స్వామి ఆలయంలో పరమేశ్వరున్ని దర్శించుకున్నారు. గార్ల, మర్రిగూడెం, పుల్లూరు శివుని ఆలయంలో ఆలయ అర్చకులు పార్వతీ పరమేశ్వరుడిని పూలమాలలు, పట్టు వస్త్రాలతో వైభవంగా అలంకరించి గోత్రనామార్చాన, రుద్రాభిషేకాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భవానిసమేత



రామలింగస్వామి ఆలయంలో అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ వేదమంత్రోత్సరణలతో భక్తులతో శివుడికి రుద్రాభిషేకం, బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయం ఆవరణంలో మట్టిదీపాలలో వత్తులు వేసి శివలింగాకారం, శివపార్వతుల ఆకారం, ఓంకారం రూపాలలో దీపాలను వెలిగించి దీపోత్సవం ఘనంగా నిర్వహించి స్వామివారికి సమర్పించి తమ మొక్కులను తీర్చుకొని, కుటుంబాలను ఆరోగ్యంగా, ఆర్ధికంగా సుఖశాంతులతో ఉండేవిధంగా చూడాలని ఆపరమేశ్వరుడిని కోరుకున్నారు. దీపం జ్యోతి పరబ్రహ్మ.. దీపంజ్యోతి మహేశ్వర దీపేనా సాద్యతే సర్వం. సంధ్యాదీపం నమోస్తుతే. మహావిష్ణువుతో సమానమైన దేవుడు, గంగతో సమానమైన తీర్థం, కార్తిక మాసంతో సమానమైన మాస ం లేదని పండితులు అంటారని అర్చకులు వివరించారు. ఈకార్యక్రమంలో టిటిడి ప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్, అత్యధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిదిన్నర యేండ్ల కాలంలో ఆగమాగమైన నిరుద్యోగ యువత జీవితాలు

**గార్ల, నవంబర్27 ప్రభాతవార్త:**
స్వరాష్ట్రంలో నీళ్ళు, నిధులు, నియామకాలే లక్ష్యంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నర యేండ్ల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం నియామకాలు చేపట్టక నిరుద్యోగుల, యువత జీవితాలను నాశనం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. బంగారు తెలంగాణను చేస్తానని మద్యం, బెల్టుషాపులకు ఇష్టారాజ్యంగా అనుమతులనిచ్చి మద్యం తెలంగాణగా మర్చారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో నిధులు మంజూరు చేసి లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని, సంక్షేమం అంటు మాయగారఢ మాటలతో అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టి




కాలంగడిపి మోసం చేశారన్నారు. రాష్ట్రంలో కుటుంబానికి పదవిలాంటి ఉద్యోగాలను నింపుకొని కోట్ల ఆస్తులను కూడగట్టి యువతను, నిరుద్యోగులను నిర్లక్ష్యం చేశారనిమండిపడ్డారు. ఇప్పటికైనా చైతన్యం రవాలరని మార్పుతెచ్చుకోవాలని, అందుకు ఈనెల30న జరిగే అసెంబ్లి ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గంలో సిపిఐ బలపరిచిన కాంగ్రేస్‌పార్టి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఓట్లువేసి అత్యధిక మెజార్టితో గెలిపాంచాలని, రాష్ట్రంలో నియంత పాలనకు చరమగీతం పాడాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రాగంరమేష్, మాగం లోకేష్, బట్టు వీరన్న, కట్టేబోయిన పిచ్చయ్య, గుగులోత్ భీమ్లా, పల్లాకోటి, పొన్నం వెంకటేశ్వర్లు, గుగులతో సక్రు, యశ్వంత్, తదితరులున్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరిక

**గార్ల, నవంబర్27 ప్రభాతవార్త:**
ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి బాణోత్ హరిప్రియానాయక్ గెలుపును కాంక్షిస్తు ముల్కనూరు పంచాయితీలోని బుడగజంగాలకు చెందిన 50కుటుంబాలు, మర్రిగూడెం, మద్దివంచ గ్రామపంచాయితీ,లకు చెందిన కాంగ్రేస్‌పార్టికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టిలోకి చేరినట్లు మండల బిఆర్ఎస్ పార్టి తెలిపింది. బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, గ్రామశ్ఖాఖ అద్యక్షులు పుల్లూరు వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ సలీం, బిఆర్ఎస్ ఉద్యమకారుడు దేవిలాల్ ఆద్వర్యంలో 50మంది బుడగజంగాల కుటుంబాలు సోమవారం మాజీఎంపి అజ్మీర సీతారాం నాయక్, డాక్టర్ రంచందర్‌నాయక్ సమక్షంలో, గార్ల ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, మర్రిగూడెం సర్పంచ్ భూక్య బుజ్జి ఆద్వర్యంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో వేర్వేరుగా బిఆర్ఎస్ పార్టిలో చేరారు. ఈసందర్భంగా పార్టిలో చేరిన వారికి వారు బిఆర్ఎస్ పార్టి కండువాలు కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఆద్వర్యంలో జరిగిన అభివృద్దిని చూసి పార్టిలోకి ఆకర్షితులు అవుతున్నారని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టి అత్యధిక సీట్లు సాధించి తిరిగి కెసిఆర్ ఆద్వర్యంలో 3వసారి హ్యాట్రిక్ కొట్టనున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టిలో చేరినవారిలో మాజిసర్పంచ్ భూక్య రాందాస్, మూడుహరి, మాజీవార్డు సభ్యులు మోజి, బోడా వీరన్న, జాటోత్ ప్రవీణ్, డీజెచిన్న, రామ్‌సింగ్, ప్రసాద్, వినోద్, శంకర్, బాబులాల్, తదితరులున్నారు.




## అన్న గెలుపునకు మొక్కులు చెల్లించిన చెల్లె



**కురవి,నవంబర్27,ప్రభాతవార్త**
మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ భారీ మెజార్టీతో గెలువాలని అతని సోదరి, కాంగ్రెస్ నాయకురాలు లకావత్ పద్మ కాంగ్రెస్ నాయకురాళ్లతో కలసి కార్తీకపౌర్ణమి సందర్భంగా సోమవారం కందికొండ గుట్టపై మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, మహబూబాబాద్ నియోజకవర్గంలో అధికారంలోకి రావాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ప్రజలకు కార్తీకమాస శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత వచ్చే కార్తీక పౌర్ణమి నాడు వచ్చి మొక్కు చెల్లించుకుంటానని తెలిపారు. కందికొండ నర్సింహస్వామి కొరిన కొర్కెలు తీర్చే కొంగుబంగారం అని అన్నారు. ఆమె వెంట మాజీ వార్డు కౌన్సిలర్ లక్ష్మి, దేవి ఇతర నాయకురాళ్లు ఉన్నారు.

## టిపిఎఫ్ కరపత్రం ఆవిష్కరణ



**మహబూబాబాద్,నవంబర్27,ప్రభాతవార్త**
మతోన్మాదాన్ని, కార్పోరేటీకరణను వ్యతిరేకించాలని టిపిఎఫ్ రాష్ట్ర నాయకురాలు రమాదేవి అన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో గుగులోతు కిషన్‌నాయక్‌తో కలసి సోమవారం తెలంగాణ ప్రజాఫ్రంట్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీళ్ల నిధులు, నియామకాల కోసం అనేక పోరాటాలు నిర్వహించి తెలంగాణ రాష్టం తెచ్చుకుంటే ఇప్పటి వరకు ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. హక్కులపై పోరాడే నాయకులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అణిచివేస్తూ అక్రమ కేసులు పెడుతూ ఉక్కుపాదం మోపుతున్నారని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం సిగ్గుచేటన్నారు. వెంటనే హక్కులకోసం పోరాటాలు చేసిన నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ, కుమారస్వామి, ఉప్పలయ్య, రమేష్, వెంకన్న, సత్యనారాయణ, హన్మంతు పాల్గొన్నారు.






# ఓం నమ:శివాయ
# నామస్మరణతో మారుమ్రోగిన శివాలయం

## దీపాలు వెలిగించిన మహిళా భక్తులు

వైరా,నవంబర్27,ప్రభాతవార్త:

వైరా పట్టణంలోని పాత శివాలయం అయ్యప్ప క్షేత్రం, పల్లిపాడు శివాలయాల్లో పులిగుట్ట లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయం, సాయిబాబా మందిరంలో ఉన్న శివలింగంకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆ పరమ శివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీకపౌర్ణమి ఆదివారం రావడంతో శివాలయాల్లో భక్తులు బారులు తీరారు. ఉదయం పుణ్యస్థానం ఆచరించి ప్రదక్షణ చేసి సాయంత్రం శివాలయాల్లో కార్తీకదీపం వెలిగించారు. ఓం నమ:శివాయ నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి. స్థానిక





రాజరాజేశ్వరి స్వామి వారి దేవాలయం, శివాలయం నందు జ్వాలాతోరణం ఉత్సవం దీపోత్సవం పంచామృతాలతో, అభిషేకములు బిల్వ గుడి సేవలు అన్నప్రసాద వితరణ కార్తీక విశేష అర్చనలు వైరా శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం దీపారాధనలు కార్తీక దామోదరభిషేకాలు అత్యంత వైభవంగా జరిగాయి. పాత శివాలయంలో సహస్ర దీపాలంకరణలో దీపాలు వెలిగించారు. శివ నామస్మరణతో మారుమ్రోగింది. జ్వాలాతోరణం కార్యక్రమాలను శివాలయం ఆలయ ప్రధాన అర్చకులు కేతముక్కల సురేష్‌కుమార్‌శాస్త్రి, ఉమాశంకర్ శాస్త్రి, కేతముక్కల అనిరుద్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండలంలో ఉన్న శివాలయాల్లో శివ వైష్ణవ శక్తి పీఠాలన్నీ మారుమ్రోగాయి. సూర్యోదయానికి ముందే పెద్ద ఎత్తున మహిళలు కార్తీక 365 వత్తులతో వెలిగించేందుకు ప్రాంతాల శివాలయాలకు చేరుకొని వెలిగించారు. ఆలయ ప్రాంగణంలో మట్టి ప్రమిదలు, ఉసిరికాయ, నిమ్మకాయ పరిధిలోను మరికొందరు పిండి ప్రమిదలులోను నెయ్యి నువ్వులు నూనెతో దీపాలు వెలిగించి కోర్కెలు తీర్చాలని కొందరు కోర్కెలు తీరాయని, మరికొందరు మొక్కుకున్నారు. కార్తీకపౌర్ణమికి వచ్చే భక్తుల కోసం శివాలయంలో కావాల్సిన ఏర్పాట్లను చేశారు. భక్తులు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాఉ నిర్ణయించుకోవడానికి కార్తీక్ దీపాలు వెలిగించడానికి అత్యధిక సంఖ్యలో వచ్చే మహిళా భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను శివాలయం కమిటీ ఏర్పాటు చేశారు. ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించేందుకు సులువుగా ఉండేవిధంగా బెంచ్‌లను ఏర్పాటు చేశారు. ఆలయాలకు మండలం, పట్టణం నుండే కాకఉండా పరిసర మండలాల నుండి భక్తులు సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నందున కావాల్సిన ఏర్పాట్లను తీర్థప్రసాదాలు అందించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు ఆలయాల లోపల ఆలయాల బయట ఆరుబయట ప్రాంతాల్లో ఉండి జ్వాలాతోరణ కార్యక్రమం కనులారా చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.





శివాలయంతో పాటు వైష్ణవ అమ్మవారి ఆలయాల్లో తదితర దేవాలయాల్లో కూడా కార్తీక దీపాలను వెలిగించారు. అన్ని శివాలయాల్లో భక్తి జనసందోహంతో భక్తులు నిండిపోయారు.

# రేషన్ బియ్యంతో పరేషాన్...

### నీళ్లలో బియ్యం వేయగానే నీళ్ల పైకి తేలుతున్న బియ్యం..
### పలుపురు వినియోగదారుల ఆందోళన





కారేపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులకు సరఫరా చేస్తున్న బియ్యంతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు పరిషాన్ అవుతున్నట్లు తెలుస్తుంది ప్రస్తుత నవంబర్ నెలలో పలువురి వినియోగదారులకు సరఫరా చేసిన బియ్యం భోజనం వండడానికి ఇతర పనుల వినియోగానికి నీళ్లలో బియ్యం పోయే గాని పైకి తేలియాడడంతో పలువురు వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు బియ్యం అలా ఉండటంతో ఆహార వినియోగానికి ఇబ్బందికరంగా మారుతుందని మహిళలు వాపోతేన్నారు పేరుపల్లి గ్రామానికి చెందిన జి పద్మ అనే మహిళ తాను తీసుకున్న రేషన్ బియ్యం నీళ్లలో పోయగానే తేలియడటంతో అనుమానం వచ్చి వాటిని వినియోగించలేదు అదేవిధంగా గ్రామంలో రేషన్ బియ్యం తీసుకున్న పలువురు వాటిని వినియోగించడం లేదని సమాచారం వీటికి సంబంధించి పలు వినియోగదారులలో నెలకొన్న అనుమానాలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సింగరేణి మండలంలో 31 రేషన్ దుకాణాల ద్వారా ప్రతి నెల 15952 రేషన్ కార్డులతో పాటు ఏ ఏ వై కింద 1037 కార్డులకు బియ్యం సరఫరా చేస్తున్నారు అదేవిధంగా వివిధ పాఠశాలలకు ప్రతినెల రేషన్ బియ్యం అందజేస్తున్నారు మండలంలో 25 టన్నుల 62 క్వింటాళ్ల 8 కేజీల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు.

## శీతల పానీయం గోదాం ప్రారంభం



కారేపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త :

మండల పరిధిలోని స్థానిక వెంకట సాయి ప్రెటోల్ బంకు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కోకో కోల శీతల పానీయం గోదామును కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు సోమవారం ప్రారంభించారు. కారేపల్లి కామేపల్లి మండలానికి చెందిన ఈ డిపో ద్వారా కోకో కోలా సంబంధించిన ప్రోడక్ట్ విక్రయిస్తారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన శీతల పని గోదాం ద్వారా డీలర్లకు లాభాలు పంట పండాలనుకోరారు. ఈ కార్యక్రమంలో డీలర్ నెల్లూరు వెంకటేశ్వర్లు, పెట్రోల్ బంక్ చైర్మన్ తోటకూరి పిచ్చయ్య స్థానికులు పాల్గొన్నారు.

## ఓటుతో సరియైన వ్యక్తిని ఎన్నుకోవాలి

గార్ల, నవంబర్27 ప్రభాతవార్త:

ఓటు అనే వజ్రాయుధాన్ని సక్రమంగా వినియోగించి సమాజానికి ఉపయోగపడే సరియైన వ్యక్తిని ఎన్నుకోవాలని బహుజన సమాజ్‌పార్టీ ఇల్లందు నియోజకవర్గ అద్యక్షులు అజ్మీర వెంకన్న సూచించారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న
# ఎంపీడీవో , పంచాయతీ కార్యదర్శులు

కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త

ః కామేపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కుడుముల విజయభాస్కర్ రెడ్డి




సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇల్లందు తాసిల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును



వినియోగించుకోవడం జరిగింది. అదే విధంగా మండల పరిధిలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శు లు గుగులోత్ నెహ్రు, బి. రవికుమార్, పెండ్ర అనిల్‌కుమార్, అనురాధ, విజయ, అనిల్, టి. రమేష్, కె. కోటేశ్వరావు, హట్కర్ పార్వతి, భాస్కర్, రవికుమార్, డి. రమేష్, రాజేష్, రాజ్‌కుమార్, చరణ్, రవి కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అమూల్యమైన ఓటును ప్రతి ఓటరు వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధమన్నారు. ఈనెల 30న అసెంబ్లీ సాధారణ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వహించాల్సి ఉన్న తరుణంలో ముందస్తుగా వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.



## ఎమ్మెల్యే గొంగిడి కూతురు ప్రచారం



రాజాపేట ప్రభాతవార్త:

ఎమ్మెల్యే కూతురు హర్షిత సోమవారం రాజాపేట మండలం బేగంపేటలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కూతురు హర్షిత కారు గుర్తుకు ఓటు వేయమని ఇంటింటికి ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ భోగ హరినాధ్ మాట్లాడుతూ.. హర్షిత రాకతో ఇంటింటా ప్రచారం కావిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలతో పాటుగా మన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత పది సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఓటర్‌కు విన్నవిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. హర్షిత ప్రచారంతో బేగంపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి మరింత ఊపునిచ్చి కారు గుర్తుకు ఎక్కువ శాతం మెజారిటీ వస్తుందన్నారు. సర్పంచ్ పంబ కరుణాకర్, ఎంపీటీసీ లేగల శ్రీలత, మాజీ జెడ్పిటిసి జిల్లా బిక్షపతి, మండల బీఆర్ఎస్ అధ్యక్షురాలు బాల లక్ష్మి, ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, నీల బాలకృష్ణ, లీగల బాలకిషన్, మంత్రాల సుమన్, సింగిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, చిగురు గణేష్, నాగారం ప్రశాంత్, దేవనపల్లి గణేష్, గౌడెల్లి రాజేష్, కూతురు హరీష్, తోట సత్యలక్ష్మి, జగదీష్, అంబాభాయ్, దేవనపల్లి రాజు, ఎడ్ల అచ్చితానంద రెడ్డి, తోట సత్తయ్య, పెద్దల రమేష్, తోట శశి తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ సాయి మందిరంలో రామనామ భజన

రాజాపేట ప్రభాతవార్త:



భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాధ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బోజు రాధమ్మ, బల్ల దామోదర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బిర్రు సుదర్శన్, నమిల బాలకిషన్, నాల్ల శేకర్, ఆడెపు శేఖర్, బెజుగం శేఖర్, కూనూరు బిక్షపతి, మఠంల రమేశ్వర్ దాస్, ఆనందం, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, ఊట్కూరి శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్తీక పున్నమి నిర్వహణ, ప్రసాద ధాత మంచాల భద్రయ్య కవిత, రాజాపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భాశెట్టి విష్ణు స్వప్న దంపతులు వారి కుటుంబ సభ్యులు సాత్విక్ శ్వేతన్, సాయి శ్వేతన్, యాదమ్మ, వెంకటయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు భజనలో పాల్గొన్నారు. కార్తీక పున్నమి సందర్భంగా మహిళలు ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగించారు. దీపాల మెటీరియల్‌ను నాళ్ల శేఖర్ పద్మ దంపతులు అందజేశారు.

## రామలింగేశ్వర స్వామికి రుద్ర కవచం బహూకరణ

మోత్కూరు ప్రభాతవార్త:

సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా మోత్కూరు శ్రీ రామలింగేశ్వర స్వామివారికి మీనాక్షి మొబైల్స్ నిర్వాహకులు గుజ్జ అశ్వినీ నరేశ్ దంపతులు రుద్ర కవచాన్ని బహుకరించారు. భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. సోమవారం ఎన్నడూ లేనివిధంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 500 మంది భక్తులు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పక్షాన గుజ్జ అశ్వినీ నరేశ్ దంపతులను ఆలయ కమిటీ ఛైర్మన్ గుండగొని రామచంద్రు గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి కారుపోతుల వెంకన్న, మొరిగాల రాజయ్య, బయ్యని రాజు, మొరిగాల శ్రీను, కోల శ్రీనివాస్, కోమటి మత్స్యగిరి, కోమటి జనార్ధన్, మహేందర్, పాల్గొన్నారు.

## ఘనంగా జ్వాలాతోరణం, దీపోత్సవం, ఊరేగింపు



సారపాక ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం సారపాక గణేష్ కాలనీలో శ్రీ శివపార్వతి, శ్రీ సీతారామాంజనేయ మందిరంలో సోమవారం కార్తీక మాసమహోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామాంజనేయ సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో జ్వాలాతోరణం, దీపోత్సవం, శివపార్వతుల ఊరేగింపు కార్యక్రమం చూపరులకు కనువిందు చేశాయి. తెల్లవారుజామునే 2 గంటల సమయం మొదలుకొని భక్తులు ఆలయ



ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. ఆలయ అర్చకులు శివగురుస్వామి కొత్తచెరువు రాఘవేంద్ర ప్రసాద్ మాట్లాడులూ.. ఆలయ నిర్వాణ స్థలదాత గడ్డం వెంకాయమ్మ(జ్యోతి) ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ ఆయలంలో ప్రత్యేకంగా శ్రీ సీతారామచంద్రులు, ఆంజనేయుడు, వినాయకుడు, కుమారస్వాములు కొలవై ఉన్నారని, ప్రతీరోజు కైంకర్యాల తోపాటు ప్రతీ మంగళవారం సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకము, ప్రతీ మంగళ, శనివారాల్లో ఆంజనేయ స్వామికి తమలపాకు పూజ, సింధూర పూజ నిర్వహిస్తామని ఆలయ కిమటీ వారిచే ఆధ్యాత్మిక గ్రంధాలయం ఏర్పాటు చేశామని, ఉచిత యోగా, ధ్యానం, శ్రీ లలిత విష్ణు శివ సహస్ర నామాలు, భగవద్గీతను నేర్పించబడుతుందని, ప్రతి ఏటా మహాశివరాత్రి నాడు శ్రీ శివపార్వతుల కళ్యాణంతో పాటు శ్రీరామనవమికి శ్రీ సీతారామచంద్ర స్వాముల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తామని అన్నారు.

## రూ.9.70 లక్షల విలువైన గంజాయి పట్టివేత



భద్రాచలం క్రైమ్,ప్రభాతవార్త:

భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఉదయం కూనవరం చెక్ పోస్ట్, భద్రాచలం వద్ద పీవీఎన్ రావు ఎస్సై, పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన రెడ్యం కుల దీపక్ రెడ్డి, పొలిమేర జగదీశ్వర్ రెడ్డి, మొహమ్మద్‌లు వద్ద గంజాయి పట్టుకున్నారు. వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా గూడూరులో ఆదికేశవ ఇంజనీరింగ్ కాలేజీలో బి-టెక్ చదువుతున్నారు. తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ డబ్బులు జల్సాలకు అతిగా ఖర్చు చేసుకొని, సరిపోకపోవడం వల్ల గంజాయి వ్యాపారం చేయాలని ఆలోచన వచ్చి, వీరు రెండు మోటార్ సైకిల్‌లపై ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులలోని సీలేరు పరిసర ప్రాంతాలలో జగ్గన్నత హండల్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసి వైఎస్సార్ కడప జిల్లాలో చిన్న చిన్న ప్యాకెట్లు చేసి అవసరమైన వ్యక్తులకు అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా, మొదటి ఇద్దరిని పట్టుకోవడం జరిగిందని సీఐ నాగరాజురెడ్డి తెలిపారు. మూడో వ్యక్తి మోటర్ సైకిల్‌తో పర్యారు అయ్యాడని, ఈ పట్టుబడిన ఇద్దరు నిందితుల వద్ద నుండి 37 కిలో గంజాయి ఒక మోటర్ సైకిల్, రెండు సెల్ ఫోనులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. వీటి విలువ రూ.9.70లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ఇద్దరిని నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది.

## ఘనంగా శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం

గార్ల, నవంబర్27 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి కళ్యాణ ం ఆదివారం రాత్రి భక్తుల నామస్మరణాలతో ఘనంగా నిర్వహించారు. కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా కార్తిక పౌర్ణమి పర్వధినం సందర్భంగా తెల్లవారు జామున 4గంటలకు అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ స్వామివారికి ఆలయ ఆవరణంలోని కోనేటి గంగాజలంతో అభిషేకించి ప్రత్యేక అబిషేకాలు భక్తులతో జరిపించారు. అభిషేకాలు, గోత్రనామార్చాన చేసి పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు ఆలయ ఆవరణంలోని కళ్యాణ మండపంలో శివపార్వతులను అలంకరించారు. రాత్రి కళ్యాణమండపంలో కళ్యాణతంతులో దంపతులు పీటలమీద కూర్చోగా వేదపండితులు, ఆలయ అర్చకులు నంగునూరి ప్రవీన్‌కుమార్ శర్మ, రామాయణం రామాచార్యులుస్వామి సన్నాయి వాయిద్యాల నడుమ వేదమంత్రాలు ఉచ్చరించరించగా కన్నుల పండుగగా కళ్యాణ తంతు జరిపించారు. హర హర మహదేవ శంభోశంకర అంటు భక్తులు నామస్మరణం జపించారు. ఈకార్యక్రమంలో టిటిడి ధర్మప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్, అత్యధిక సంఖ్యలో మహిళాభక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## భద్రాద్రిలో గెలిచేది పొదెం వీరయ్యనే: వినోద్

భద్రాచలం అర్భన్, ప్రభాతవార్త :



భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి పొదెం వీరయ్యనే అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కలిగినిడి వినోద్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో తిరుగుతుంటే ప్రజలందరూ కాంగ్రెస్ నాయకులకు బ్రహ్మరథం పడుతున్నారని, ఎవ్వరి నోట విన్నా కాంగ్రెస్ మాటనే వినిపిస్తుందని అన్నారు. భద్రాచలం అభివృద్ధి పొదెం వీరయ్యతోనే సాధ్యమవుతుందని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కూడా కాంగ్రెస్ పార్టీనే అని పొదెం వీరయ్యను గెలిపిస్తే మంత్రి బాధ్యతలు స్వీకరించి భద్రాచలానికి మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. కావున భద్రాచలం నియోజకవర్గ ప్రజలందరూ పొదెం వీరయ్య హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాల్సిందిగా కోరారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రత్యేక పూజలు



రాజాపేట ప్రభాతవార్త:

కార్తీక పౌర్ణమి సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బీఆర్ఎస్ శ్రేణులు గొంగిడి సునీత గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాజాపేట మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రదర్శన నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉన్నారని, అవి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. రాజాపేట మండలం కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఓటర్లకు చూపిస్తూ జోరుగా సాగింది. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. మోత్కుపల్లి ప్రవీణ్, చింతల దాస్, బిళ్ళకుదురు రాజు, సట్టు సిద్ధులు, గొల్లపల్లి సాయి, మాడిశెట్టి సత్యనారాయణ, ఎర్రగోకుల కృష్ణ, సకినాలు ఉపేందర్, గుంటి రాజయ్య, సిరి రంగ మహేష్, చింతల కోటయ్య, గుర్రం బాబు పాల్గొన్నారు.

# బీజేపీతోనే మాదిగ జాతికి న్యాయం జరుగుతుంది

## -ఎస్సీల ఏబీసీడీల వర్గీకరణ చేసే బాధ్యత నరేంద్ర మోడీ తీసుకున్నారు
## -మాదిగలందరూ బీజేపీకి అండగా ఉండి గెలిపించాలి: మందకృష్ణ మాదిగ



భువనగిరి ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీలో తమ జాతికి 60 ఏళ్లుగా జరగని సామాజిక న్యాయం బీజేపీ ప్రభుత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరగబోతుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలో బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ జిల్లా పార్టీ అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. 30 ఏళ్లుగా తాను జరుపుతున్న ఎస్సీ, ఎబిసిడి వర్గీకరణ ఉద్యమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలు కమిటీలు వేయడం కమిటీలు ఇచ్చిన నివేదికలను బుట్ట దాఖలు చేస్తూ మాదిగలను మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఎస్సీల న్యాయమైన వర్గీకరణ డిమాండ్‌ను పరిశీలించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్గీకరణపై సానుకూలంగా స్పందించి మీ జాతికి బిజేపీ న్యాయం చేస్తుందని మామీ ఇచ్చి అక్కున చేర్చుకుని కమిటీని వేశారని అన్నారు. ఆయన నాయకత్వంలోనే తమ జాతికి న్యాయం జరుగుతుందని సంపూర్ణ విశ్వాసాన్ని మందకృష్ణ వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తమ జాతి అందరూ బీజేపీకి అండగా ఉండాలని నిర్ణయించుకుని జరుగుతున్న ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడానికి కృషి చేయాలని ఆయన కోరారు. తాము ఎవరికి వ్యతిరేకం కాదు, ఎవరి రిజర్వేషన్‌లను తీసుకోవడం లేదు, జనాభా ప్రాతిపదికను తమకు దక్కాల్సిన రిజర్వేషన్‌లను మాత్రమే అడుగుతున్నామని కృష్ణ స్పష్టం చేశారు. పదేళ్ల బీజేపీ పరిపాలనను పరిశీలిస్తే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం బీజేపీలోనే జరుగుతుందని వివరించారు. వాజ్పాయ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో మైనార్టీ వర్గానికి చెందిన అబ్దుల్ కలాంను రాష్ట్రపతి చేశారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన అనంతరం దళిత వర్గానికి చెందిన రామ్నాథ్ గోవింద్ వ్యక్తిని రాష్ట్రపతి చేశారు. అనంతరం ఆదివాసి వర్గానికి చెందిన మహిళ ముర్మును రాష్ట్రపతిని చేసి ఆ పార్టీలో సామాజిక న్యాయం ఈ విధంగా అమలవుతుందో స్పష్టమవుతుంది అని అన్నారు. బీజేపీ పార్టీ అంటే బ్రాహ్మణులు వైశ్యులకు సంబంధించినదని పేరు ఉన్నది కానీ ఆ పార్టీలో అన్ని వర్గాల వారు ఉన్నారన అన్నారు. కేసీఆర్ తన ప్రభుత్వంలో సామాజిక వర్గాలకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ తన కాబినెట్‌లో అన్ని వర్గాలకు సమస్తమైన స్థానం కల్పించి సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్నారని మందకృష్ణ పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించి బీసీ సోదరులకు మంచి అవకాశం కల్పించాలని ఆ పార్టీలో జరుగుతున్న సామాజిక న్యాయానికి పార్టీ చేసిన బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ఇచ్చిన హామీ నిదర్శనం అన్నారు. విలేకరుల సమావేశంలో జాతీయ పార్టీ నాయకులు సత్య కృష్ణ, ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు, వేముల అశోక్, రాష్ట్ర నాయకులు కృష్ణ ప్రసాద్, పాశం భాస్కర్, పడమటి జగన్మోహన్ రెడ్డి, నర్ల నర్సింగ్‌రావు, పోతంశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. పలువురు బీజేపీ నాయకులు మందకృష్ణ మాదిగను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం



తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ శివారులో గల అతి పురాతమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి, కళ్యాణ తంతును వేద బ్రాహ్మణులు పేద మంత్రో చరణాలతో వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భక్తులు ఓడిబియ్యాన్ని సమర్పించారు. కళ్యాణం అనంతరం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, వేద బ్రాహ్మణులు అప్పల గోపాల శర్మ, ఆలయ నిర్వాహకులు పలుగుల శ్యాంసుందర్, పోతరాజు నరసింహులు, ఆలయ పురోహితులు తిరుక్కోవల్లూరు చక్రపాణి, రాజు, సంతోష్, ఎస్.సంతోష్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానానికి వంట పాత్రలు బహుకరించిన ఇమ్మడి బ్రదర్స్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంఓలని శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానానికి మండల కేంద్రానికి చెందిన ఇమ్మడి సంతోష్ చంద్రకాంత్ శివకాంత్‌లు సోమవారం వంట పాత్రలను బహుకరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ.. దాతలు వంట పాత్రలు బహూకరించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తిప్పారం నాగ బ్రహ్మం కుమార్, నవీన్, వినోద్, మల్లేష్, బొల్లారం రవి, ఉదయ్, కార్తీక్, వినోద్ పాల్గొన్నారు.



## వైభవంగా మాధవరాయుని కళ్యాణోత్సవం



తుర్కపల్లి, ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని మాధవారాయుని గుట్టపైన సోమవారం కీర్తక పౌర్ణమి వుభదినాన శ్రీ మాధవరాయుని కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గట్టు నిఖిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూమిక సత్యనారాయణ వ్రతాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టు తేజస్వి నిఖిల్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాధవరాయుని కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, 2000 సంవత్సరాల చరిత్ర గల మాధవరాయుని దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాట పోషమని పెంటయ్య, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఉపసర్పంచ్ సీత రాజు, ఆలయ చైర్మన్ మహాదేవుని శ్రీనివాస్, ఉపసర్పంచ్ సీత రాజు, ఆలయ చైర్మన్ మహాదేవుని బాలలింగం, మాజీ సర్పంచులు, హరి నాయక్ సీత నారాయణ, ఆలయ పూజారి జంగం చంద్రమౌళి, వార్డు మెంబర్లు, సిద్ధెంకి మహేష్, పగిడిపల్లి నరేష్, సుంకరి నగేషన, ఇటుకపల్లి మమత బాలశంకర్, గట్టు రఘుపతి, గట్టు నరసింగరావు, గట్టు అఖిల్, గందం నాగరాజు, సుంకరి బాలరాజు, జూకంటి శ్రీకాంత్, ఎరుకల శ్రీకాంత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటింటికి బీఆర్ఎస నాయకులు ప్రచారం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో మండల కంప్రదంతో పాటు మండలంలోని రాయికుంటపల్లి, మేడికుంటపల్లి, గిరిబోయినగూడెం గ్రామాలలో సోమవారం ఆలేరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, ఎండి.బురాన్, సిరబోయిన నర్సింలు యాదవ్, ఎగ్గిడి కృష్ణ, పన్నాల నవీన్ రెడ్డి, అనంతుల జంగారెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, యాదయ్య, బోట్ల పాండు, సీసా రాములు, గంధమల్ల మధు, వీర నరసింహ, చిరంజీవి, బొట్ల ప్రశాంత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలిని ప్రజలందరూ పాటించాలి

అడ్డగూడూరు ప్రభాతవార్త:

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నియమవళిని మండల పరిధిలోని ప్రజలందరూ తప్పక పాటించాలని ఎస్సై డి.నాగరాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ దృష్ట్యా ముగింపుకు 48 గంటల ముందే 144 సెక్షన్ అమల్లోకి వస్తుందని, నవంబర్ 28 సాయంత్రం 5 గంటల నుండి నవంబర్ 30న పోలింగ్ ముగిసే వరకు వైన్ షాపులు, బెల్ట్ షాపులతో మద్యం అమ్మితే కేసులు పెడుతామన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, సమావేశాలు, ఇంటింటి ప్రచారం లాంటివి చేయవద్దని సూచించారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయి. ఈ ప్రాంతాల్లో ఎక్కడా ప్రచారం చేయడం, గుర్తులు, బ్యానర్లు ప్రదర్శించకూడదు. వీటిని అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండలంలోని చౌళ్ళరామారం గ్రామానికి చెందిన మందుల సోమయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి సోమవారం మృతుడి పార్థివదేహానికి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంటఎ ఎంపీపీ అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు తోట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యీ సతీమణి



అడ్డగూడూరు ప్రభాతవార్త:

నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ గెలుపును ఆకాంక్షిస్తూ సోమవారం ఆయన సతీమణి కమల మండలంలోని కోటమర్తి, డి.రేపాక గ్రామాల్లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఆలయ చైర్మన్ ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:

రఘునాథపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం శుక్లపక్షం సోమవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ చైర్మన్ చింతకింది రామదాసు సతీసమేతంగా శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీ సాయి కిరణ్ చార్యలు వారికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, కమిటీ సభ్యులు భోగ లక్ష్మీనారాయణ, బొద్దుల వెంకటేశం, సామల భాస్కర్, వల్లకాటి బాబురావు, చింతపండు శ్రీధర్, బిజ్జాల ఆంజనేయులు, చెన్న నర్సింగరావు, కటకం సంతోష్, చిప్ప సుదర్శన్, చేన్న బాల సిద్ధులు, పాల్గొన్నారు.

# రానున్న మూడు రోజులు అత్యంత కీలకం

**టీములు అప్రమత్తతో పటిష్ట పర్యవేక్షణ చేయాలి : కలెక్టర్**

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 27 - ప్రభాతవార్త:
రానున్న మూడు రోజులు అత్యంత కీలకమని టీములు అప్రమత్తతో పాటు పటిష్ట పర్యవేక్షణ చేయాలని జిల్లా ఎన్నికల అదికారి, కలెక్టర్ ప్రియాంక అల అన్నారు. సోమవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో సైలెంట్ పిరియడ్, మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు ఓట్ల లెక్కిపు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు ప్రచార కార్యక్రమాలు నిలిచిపోతున్నట్లు చెప్పారు. పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందుగా ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిలిపివేయాల్సి ఉన్నందున మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని రకాల ప్రచార కార్యక్రమాలు నిలిపివేయాలని అన్నారు. మన జిల్లాలో 30వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్న దృష్ట్యా జిల్లాలో 28వ తేదీ సాయంత్రం 4 గంటలకు అన్ని రకాల ప్రచార కార్యక్రమాలు ముగుస్తు న్నట్లు చెప్పారు. అదే విధంగా 144 సెక్షన్ అమలులోకి వస్తుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సభలు, సమావేశాలు నిర్వహించవద్దని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని రకాల ప్రచార కార్యక్రమాలు నిలిపి వేస్తున్నందున, ప్రజలు గుంపులుగా చేరకూడదని అన్నారు. ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు నియమించిన టీములు



మరింత అప్రమత్తంగా ఉండాలని, రానున్న మూడు రోజులు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చాలా ప్రధానమని, పటిష్ట పర్యవేక్షణ జరగాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీవో మధుసూదన్ రాజు, డీఆర్వో రవీంద్రనాథ్, డీపీఆర్వో శ్రీనివాస్, డీఈవో వెంకటేశ్వరచారీ తదితరులు పాల్గొన్నారు.

**పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు: కలెక్టర్**

పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రియాంక అల అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఇతర అధికారులతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొనగని మాట్లాడారు. ఎన్నికల కమీషనర్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులకు ఏర్పాటు చేయనున్న మోడల్ పోలింగ్ కేంద్రాలను సుందరంగా తయారు చేయాలని కలెక్టర్ అన్నారు. ఎన్నికల ప్రచార సమయం నవంబర్ 28వ తేదీ సాయంత్రం 4 గంటలకు ముగుస్తుందని, అనంతరం 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాల్సి




ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో రవీంద్రనాథ్, డీపీఆర్వో శ్రీనివాస్, వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారి సులోచనారాణి, స్వీప్ నోడల్ అధికారి త్రినాథ్‌బాబు, ఎల్‌డీఎం రామిరెడ్డి, డీఈవో వెంకటేశ్వరచారీలు పాల్గొన్నారు.

**రేపు పోలింగ్ మెటీరియల్ పంపిణీ**

పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలు, పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత నియోజకవర్గ రిసెప్షన్ కేంద్రాల నుంచి స్ట్రాంగ్ రూములకు తరలింపులో రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రియాంక అల అన్నారు. సోమవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో 29వ తేదీన పోలింగ్ మెటీరియల్ పంపిణీ, 30వ తేదీన రిసెప్షన్ కేంద్రాల నుంచి ఈవీఎంలు, స్ట్రాంగ్ రూములకు తరలింపుపై సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్ కిషోర్,గణేష్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ అజయ్‌లాల్‌చంద్ సోనేజీ, పోలీస్ అబ్జర్వర్ స్వప్న శేఖర్, జయంత్ సింగ్, రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి 200 మీటర్లు దాటి అనుమతి లేదని, పోలింగ్ కేంద్రం సమీపంలో ఎలాంటి ప్రచారం నిర్వహించడానికి అనుమతి లేదని, రాజకీయ పార్టీలు సహకరించాలని సూచించారు.

# ఖమ్మం భవిష్యత్‌కి సంబంధించిన ఎన్నికలు

**-రాజధాని తరువాత అంత అభివృద్ధి చెందింది కేవలం ఖమ్మం మాత్రమే**
**-వరదల సమయంలో అంతా కష్టపడి ఒక్క ప్రాణం పోకుండా చూశాం**
**- మున్నేరు బ్రిడ్జిపై తీగల వంతెనకు నిధులు తీసుకువచ్చా**
**-నగరంలో భారీ రోడ్ షోలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరం 15, 23, 43, 46, 48, 53, 57వ డివిజన్లలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ బీఆర్ఎస్ శ్రేణుల నడుమ భారీ రోడ్ షో చేపట్టారు. ఈ సందర్భంగా ప్రచార వాహనంపై నుండి ప్రజలను పలకరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయా డివిజన్లలో పలు కూడళ్లలో ప్రజలనుద్దేశించి వారు మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు ఖమ్మం భవిష్యత్‌కి సంబంధించిన ఎన్నికలు అని, తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అంత అభివృద్ధి చెందిది ఖమ్మం నియోజకవర్గం అని, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ఖమ్మం అభివృద్ధి గురించి చాలా సందర్భాల్లో గొప్పగా చెప్పారని తెలిపారు. మున్నేరు వరదల సమయంలో నేను రాత్రి వరకు ప్రజల మధ్య ఉండి, ముంపులో చిక్కుకున్న వారిని బయటకు తీసుకుని వచ్చామని, వరదల సమయంలో అంతా కష్టపడి ఒక్క ప్రాణం పోకుండా చూశామని,



ముంపు గురైన ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశానని, ప్రతి కుటుంబానికి ఆర్థిక సాయం కింద రూ.8వేలు అందించానని అన్నారు. నా మీద పోటీ చేసే అభ్యర్థి 40 ఏళ్ళుగా ప్రజలకు కష్టమొస్తే పలకరించిన పాపాన పోలేదని విమర్శించారు. కరోనా సమయంలో సైతం నేను ప్రజల మధ్య ఉంటూ కరోనా వచ్చిన ప్రజలను వీడలేదన్నారు. మూడోసారి హ్యాట్రిక్ విజయం అందుకుని మళ్ళీ సీఎం కేసీఆర్ అవుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. మున్నేరు బ్రిడ్జిపై తీగల వంతెనకు నిధులు తీసుకువచ్చానని, ఇప్పుడున్న కాంగ్రెస్ అభ్యర్థి గతంలో లకారం చెరువు, గోళ్లపాడు ఛానెల్ ఆధునీకరణను గాలికి వదిలేసిన వ్యక్తిని గెలిపిస్తారా, నన్ను గెలిపిస్తారా మీరే ఆలోచన చేయాలని అన్నారు. నేను అభివృద్ధి చేస్తే ఆయన చేసినట్లు చెప్పుకుంటున్నారని, దీనిని చూస్తుంటే మందికి పుట్టిన బిడ్డను తనకు పుట్టినట్లుగా చెప్పుకున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాంలో టీడీపీ ఎమ్మెల్యేగా



ఉంటే అభివృద్ధి చేశా అంటే ఎలా నమ్ముతారని, అర్ధరాత్రి అయినా అపరాత్రి అయినా అజయ్ అంటే ధైర్యం, నేను కావాలా, స్థానికేతరుడు కావాలా ఆలోచించండి అని సూచించారు. 2014లో ఆయన నా మీద పోటీ చేస్తే ప్రజలు నన్ను గెలిపించారని, మరోసారి ఆయనను ఓడించాలని, రాబోయేది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే అని, నాకు కీలక బాధ్యతలు అప్పగించారని, మొదటి ఈవీఎంలో మొదటి స్థానంలో ఉన్న కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండని, ఖమ్మం నగరాన్ని రెట్టింపు అభివృద్ధి చేస్తా, కొంత పని మిగిలి ఉంది దానిని పూర్తి చేసేందుకు మరోసారి అవకాశం ఇవ్వండని కోరారు. ఈవీఎంలు మూడు ఉన్నాయని, మొదటి మిషన్‌లో మొదటి స్థానంలో ఉన్న కారు గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.



## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్**
**పోలీస్ కమిషనర్ సూచన**

ఖమ్మం,నవంబర్ 27, ప్రభాతవార్త ః



ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి. పి. గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి, జిల్లా ఎన్నికల అధికారి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనే మాట్లాడుతూ, ఈ నెల 30న జరిగే పోలింగ్ కు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 97.5 శాతం ఓటర్ సమాచర స్లిప్పులు పంపిణీ చేసినట్లు, 27 వేల ఓటర్ సమాచార స్లిప్పులు సంబంధిత ఓటర్లు అందుబాటులో లేక పంపిణీ కాలేదని, అట్టి వాటిని రిటర్నింగ్ అధికారులకు తిరిగి ఇచ్చినట్లు తెలిపారు. ఓటర్ సమాచార స్లిప్పు కేవలం సమాచారం కొరకు మాత్రమే నని, ఓటు వివరాలు ఆన్లైన్ లో, సంబంధిత బిఎల్ఓ ద్వారా తెలుసుకోవచని, లేకున్న ఓటు వేయవచ్చని, గుర్తింపు కార్డులు వెంట తీసుకొని, సంబంధిత పోలింగ్ కేంద్రంలో ఓటు వేయవచ్చని ఆయన అన్నారు. జిల్లాలో 235315 క్రొత్త ఎపిక్ కార్డులు సంబంధిత ఓటర్లకు అందజేసినట్లు, ఓటరు నమోదు చివరి రెండు రోజుల్లో దరఖాస్తు చేసిన 9900 మందికి ఎపిక్ కార్డులు సోమవారం అందినట్లు, వీటిని త్వరగా బట్వాడా కొరకు ఎన్నికల సంఘం బిఎల్ఓ ల ద్వారా చేయాలని అనుమతి ఇచ్చిందని, మంగళవారం లోగా రాజకీయ పార్టీల వారికి సమాచారం ఇచ్చి, పంపిణీ పూర్తిచేస్తామన్నారు. రాజకీయ పార్టీలు తమ పోలింగ్ ఏజెంట్ల జాబితా ఇవ్వాలన్నారు. పోలింగ్ ముగిసే 48 గంటల ముందు, మంగళవారం సాయంత్రం నాటికి ఇతర జిల్లాలకు చెందిన వారు వెళ్లిపోవాలన్నారు. పోస్టల్ ఓటింగ్ చేపట్టి, ఎన్నికల విధుల సిబ్బందికి ఓటుహక్కు వినియోగానికి చర్యలు తీసుకున్నామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సిసి టివి కెమెరాలు ఏర్పాటుచేశామన్నారు. ఫిర్యాదులు ఉంటే సి విజిల్ యాప్ ద్వారా చేయాలన్నారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, డ్రై డే సందర్భంగా మంగళవారం సాయంత్రం అన్ని వైన్ షాపులు మూసిసిస్తారన్నారు. బయటి వ్యక్తులు జిల్లాలో ఉండడానికి వీలులేదన్నారు. 29 లోగా వాహనాల పాసులు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జి. కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సత్యం బాబు, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, టిడిపి పార్టీ ప్రతినిధి కె. కరుణాకర్, కృష్ణ ప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి తిరుమల రావు, సిపిఎం పార్టీ ప్రతినిధి నున్నా నాగేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మూడు రోజులు వైన్‌షాపులు బంద్

కొత్తగూడెం, నవంబర్ 27 - ప్రభాతవార్త:
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం నుంచి మూడురోజుల పాటు రాష్ట్రంలోని వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు బంద్ కానున్నాయి. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి ఈ నెల 30వ తేదీన ఎన్నికలు ముగిసే వరకు మూసివేయాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా షాపులు తెరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అటు పలు కమిషనరేట్ల పరిధిలో మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి 144 సెక్షన్ అమలులోకి రానుంది.